17వ వసంతంలోకి

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అనంతపురం | శ్రీ సత్యసాయి

ఆదివారం | 02 జూన్ 2024 | పేజీలు 8

### శ్రీ నెట్టికంటి అంజయ్యకు

# విశేష పుష్పాలంకరణ

### శాశ్వత అన్నదానం రూ.1,50,116లు విరాళం



**గుంతకల్లు రూరల్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు మండల పరిధిలోని కసాపురం గ్రామంలోని శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి వారి దేవస్థానం నందు శనివారం దక్షిణాది హనుమాన్ జయంతి సందర్భంగా శ్రీ స్వామి వారికి విశేష పుష్పాలంకరణ, తోమాల సేవ, స్వర్ణ వజ్రకవచ అలంకరణ మరియు యాగశాల నందు ఉదయం 7:30 నుండి మధ్యాహ్నం 1:00 వరకు ఆరాధన, వేద, సుందరకాండ, మన్యుసూక్త పారాయణలు, హెూమము, శ్రీరామ ఆంజనేయ మూల మంత్ర అనుష్టానములు, ఉదయం 9 గంటల నుండి శ్రీరామ పట్టాభిషేకం

మిగతా 4లో




చిద్రమవుతున్న విద్యార్థుల భవిష్యత్తు... | బలవంతపు చేరికలతో మనోవేదన.. | ఇదేమని అడిగితే బెదిరింపులు..

# కన్సల్టెన్సీల కాసుల కక్కుర్తి

సర్టిఫికెట్లు ఇచ్చేందుకు భారీ మొత్తంలో డబ్బులు డిమాండ్...



అత్యుత్తమ కళాశాలలో ఉన్నత చదువులు చదవాలన్న విద్యార్థుల సంకల్పం.. తల్లిదండ్రుల కలలే వారి రాబడి. పదవ తరగతి, ఇంటర్మీడియట్ పూర్తి చేసి కలల ప్రపంచంలో విద్య విహారం చేయాలనుకున్న విద్యార్థుల రెక్కలను ముక్కలు చేస్తున్న అకాడమీల మాటున కన్సల్టెన్సీల కథ ఇది.

**వారి వెనుక ఉన్న ఖాకీలెవ్వరు.. మేజర్ న్యూస్ పరిశోధనాత్మక మరో కథనంలో..**

**ఆ కన్సల్టెన్సీలకు అనుమతులు లేవు.. : జేఎన్టీయూఏ రిజిస్ట్రార్ ఆచార్య శశిధర్**

**కాసుల కక్కుర్తి తో విద్యార్థుల భవిష్యత్తును అనేక కన్సల్టెన్సీలు చిద్రం చేస్తున్నాయి. పదవ తరగతి, ఇంటర్మీడియెట్ పూర్తిచేసిన విద్యార్థుల ఫోన్ నెంబర్లను కనుక్కొని వారికి అత్యుత్తమ కళాశాలలో సీటు ఇప్పిస్తామని ఎర వేస్తున్నారు. వారి మాయలో పడితే సర్టిఫికెట్లను తీసుకొని రూ.వెయ్యి రూపాయలు రుసుము చెల్లించుకుంటారు. ఆ తర్వాత వారు టై అప్ అయిన కళాశాలలో విద్యార్థులకు సీటును (రూ. 15 వేల నుండి రూ. 25 వేల వరకు కమీషన్ తీసుకొని) కేటాయిస్తున్నారు.**



**అనంతపురం విద్య, మేజర్ న్యూస్**

మీరు చెప్పిన కళాశాల ఒకటి మాకు సీటు వచ్చిన కళాశాల ఒకటి ఇదేమిటని అడిగితే మీ అబ్బాయికి పాలిటెక్నిక్ లో వచ్చిన ర్యాంక్ ఇదే.. బీటెక్ లో సీటు రావాలంటే మీ అబ్బాయి లేదా అమ్మాయి మార్కులకు ఈ కళాశాలలో సీటు రావడమే గొప్ప అంటూ చేతులు దులుపుకునే ప్రయత్నం చేస్తున్నారు.

04 పేజీలో

### కౌంటింగు ముగిసే వరకు ఇదే అంకితభావం

# చిత్తశుద్ధితో పని చేయండి

**అనంతపురం రేంజ్ డి.ఐ.జి డాక్టర్ షిమోషి, జిల్లా ఎస్పీ గౌతమిశాలి**



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** కౌంటింగు రోజున జిల్లాను ప్రశాంతంగా ఉంచడమే మన లక్ష్యం... సమిష్టిగా శ్రమిద్దాం అని అన్నారు. ఎలాంటి సవాళ్లు ఎదురైనా ధీటుగా ఎదుర్కొనేలా పోలీసు సిబ్బందిని డి.ఐ.జి, జిల్లా ఎస్పీలు సంసిద్ధం చేశారు. ఈరోజు నుండీ కౌంటింగ్ ముగిసే వరకు ఎవరికి అప్పగించిన విధులు వారు సక్రమంగా, సమర్థవంతంగా నిర్వహించేలా ఆదేశాలు జారీ చేశారు. కౌంటింగు జరిగే అనంతపురం జెఎన్టీయు, పరిసరాలను డి.ఐ.జి, ఎస్పీలు పరిశీలించారు. కౌంటింగు కేంద్రాల వద్ద బందోబస్తు మొదలు సమస్యాత్మక గ్రామాలు/ కాలనీలలోని పికెట్లు, మొబైల్ పార్టీలు, స్ట్రైకింగ్ ఫోర్స్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ , క్విక్ రెస్పాన్స్ టీంలు ... ఇలా అన్ని విభాగాలు ఎగ్జిట్ పోల్స్ వెలువడనున్న నేపథ్యంలో ఎలాంటి అల్లర్లు జరుగకుండా ముందస్తుగానే ఈరోజు నుండే విధుల్లో నిమగ్నమయ్యారు. ఏవైనా అల్లర్లు,

మిగతా 4లో



### కౌంటింగ్ సజావుగా నిర్వహించేందుకు

# అభ్యర్థులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలి

**జిల్లా కలెక్టర్ , జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్ కుమార్**

**అనంతపురం, మేజర్ న్యూస్:** సాధారణ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ సజావుగా నిర్వహించేందుకు అభ్యర్థులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్ కుమార్ పేర్కొన్నారు. శనివారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో సాధారణ ఎన్నికలు – 2024పై అభ్యర్థులు, రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఎన్నికల కమీషన్ సూచనల ప్రకారం కౌంటింగ్ కోసం అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. ఎన్నికల కౌంటింగ్ కోసం జేఎన్టీయూలో పార్లమెంట్ నియోజకవర్గం మరియు 8 అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, జేఎన్టీయూ మెయిన్ బిల్డింగ్, ఈసీఈ డిపార్ట్మెంట్ బిల్డింగ్,

మిగతా 3లో



### కౌంటింగ్ సిబ్బందికి

# రెండవ విడత ర్యాండమైజేషన్

**ఎన్నికల అధికారి అరుణ్ బాబు**

**పుట్టపర్తి మేజర్ న్యూస్ :** సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ నిర్వహణ కోసం మొత్తం 827 మంది కౌంటింగ్ సిబ్బందికి రెండవ విడత ర్యాండమైజేషన్ ద్వారా ఆయా నియోజకవర్గాలకు విధులను కేటాయించడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి అరుణ్ బాబు పేర్కొన్నారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలో ఎన్నికల కౌంటింగ్ రెండో విడత రాండమైజేషన్ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో కౌంటింగ్ అబ్జర్వర్ స్నేహల్ పీనాయక్, డిఆర్ఓ కొండయ్య, పుట్టపర్తి,ధర్మవరం ఆర్వో లు భాగ్యరేఖ, వెంకట శివ సాయి రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఎన్నికల కమీషన్ నిర్ణయించిన

మిగతా 3లో

# ఓట్ల లెక్కింపులో ఎలాంటి ఆటంకాలు కలిగించరాదు

**జాయింట్ కలెక్టర్, ఉరవకొండ ఎన్నికల రిటర్నింగ్ అధికారి కేతన్ గార్గ్**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియలో భాగంగా కౌంటింగ్ ఏజెంట్లు కేంద్రంలో ఎలాంటి ఆటంకాలు కలిగించరాదని, నిర్ణీత సమయానికి ఫలితాలు వెల్లడించేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని జాయింట్ కలెక్టర్ ఉరవకొండ రిటర్నింగ్ అధికారి కేతన్ గార్గ్ తెలిపారు. శనివారం స్థానిక దేవాంగ కళ్యాణ మండపంలో పార్టీ అభ్యర్థులు, కౌంటింగ్ ఏజెంట్లు కేంద్రంలో అనుసరించాల్సిన నియమాలపై రిటర్నింగ్ అధికారి వారికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కేతన్ గార్గ్ ఓట్ల లెక్కింపు వివరాలు తెలియజేసి, ఏజెంట్లు లేవనెత్తిన సందేహాలను నివృత్తి చేశారు. ఓట్ల లెక్కింపు సమయంలో ఎలాంటి అవరోధాలు సృష్టించినా అలాంటి వారిని వెలుపల కు పంపే అధికారం రిటర్నింగ్ అధికారికి ఉంటుందని గుర్తు చేశారు. ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలు కచ్చితంగా పాటించి అన్ని పార్టీల అభ్యర్థులు, వారి ఏజెంట్లు పారదర్శకంగా ఎన్నికల ఫలితాల వెల్లడికి సహకరించాలని కోరారు. ఓట్ల లెక్కింపు పక్రియకు 18 టేబుల్స్ కు పెంచినందున తుది ఫలితాలు నిర్ణీత సమయానికి ప్రకటించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని రిటర్నింగ్ అధికారి తెలిపారు.

## వలి ఆశ్రమంలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు..



**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** అనంతపురం హెచ్ ఎల్ సి కెనాల్ దగ్గర శ్రీ కొల్హాపూర్ మహాలక్ష్మి ఆలయం వలి స్వామి ఆశ్రమంలో హనుమాన్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఉదయం నుంచే స్వామి సుంకేసుల నవీన్ చే అభిషేకము సింధూరము, వడమాల తర్వాత హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. ఒంటి గంటకి మహా మంగళహారతి తీర్థ ప్రసాదం వినియోగం జరిగినది. ఈ కార్యక్రమంలో శ్రీ విద్యా నరసింహ భారతి తోపాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఆశ్రమం నిర్వాహకులు విజయ్ కుమార్ కొండారెడ్డి జయ చంద్రారెడ్డి బాబు కిషోర్ ఉమామహేశ్వర్ శ్రీనివాసులు జయ లక్ష్మి లతా తదితరులు భక్తులకు తీర్థప్రసాదాలు వితరణ గావించారు.

## 6న కాశీ విశ్వేశ్వర కోదండ రామాలయంలో శని జయంతి

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** ఈనెల ఆరవ తేదీన గురువారం అనంతపురం మొదటి రోడ్డు కాశీ విశ్వేశ్వర కోదండ రామాలయంలో వైశాఖ బహుళ అమావాస్య ను పురస్కరించుకొని శని జయంతి నిర్వహిస్తున్నట్లు ఆలయ రిత్వికులు తెలిపారు. ఆరోజు ఉదయం 8:30 గంటలకు శనీశ్వర స్వామికి తైలాభిషేకం నిర్వహిస్తామని తెలిపారు. అలాగే 11వ తేదీ మంగళవారం పంచమి అశ్లేష నక్షత్రం సందర్భంగా ఉదయం 8:30 గంటలకు సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి పాలాభిషేకం నిర్వహిస్తామని పేర్కొన్నారు. గ్రహదోష పూజ దోష ఉన్నవారికి ఇది చాలా మంచిదని పేర్కొన్నారు.

## ఖరీఫ్‌లో మేలైన యాజమాన్య పద్ధతులు పాటించవలసిన జాగ్రత్తల గురించి ఎఇఓలకు, ఆర్‌బికె స్టాఫ్‌కు శిక్షణ



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** కలెక్టర్ ఆదేశాల మేరకు డిఆర్‌సి (డిస్టిక్ రిసోర్స్ సెంటర్) అనంతపురం నుండి ఎడిఎ శైలజ, ఉరవకొండ డివిజన్ ఎడిఎ పద్మజ, ఎఇఓ ప్రసాద్, గుంతకల్లు మండల వ్యవసాయ అధికారి కె స్వాతి ఆధ్వర్యంలో ఎఇఓలకు, ఆర్‌బికె స్టాఫ్‌కు మరియు రైతులకు ప్రస్తుత ఖరీఫ్ లో మేలైన యాజమాన్య పద్ధతులు పాటించవలసిన జాగ్రత్తలను మరియు మెళుకువలను తెలియచేశారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్ నందు సరియైన సమయంలో వర్షాలు పడుతున్నందున ఆ వర్షపు నీటిని రైతులు లోతు దుక్కులు దున్నడం ద్వారా వారి పొలంలోనే ఆ నీరు ఇంకి పోయే విధంగా చేసుకోవాలని, మరియు ముఖ్యంగా వేరుశనగ, కంది, ఆముదంలలో అధిక దిగుబడిని ఇచ్చే మేలైన రకాల గురించి విత్తన శుద్ధి, కలుపు నివారణ, ఎరువుల వినియోగం, పురుగు మందుల వాడకం, వంటి మొదలగు వాటిపై సమగ్ర శిక్షణను అందించారు.





## గ్రామ గ్రామాన హనుమంతుడి జన్మదినోత్సవం

**అనంతపురం మేజర్ న్యూస్ :** పామిడి.పట్టణంతో పాటు గ్రామ గ్రామాన శనివారం హనుమంతుడి జన్మదినోత్సవం కన్నుల పండువగా జరిగింది. ఆంజనేయస్వామి ఆలయాల్లో ఉదయం నుంచి విశేష పూజ లు నిర్వహించారు. అనంతరం స్వామి వారిని వివిధ పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు. వర ఆంజనేయస్వామి, కోట ఆంజనేయ స్వామి ఆలయాలలో శ్రీరాముల కళ్యాణోత్సవం జరిపించారు. పంచ ముఖాంజనేయస్వామి, కాళాపురంలో ఆంజనేయస్వామి ఉత్సవ విగ్రహా న్ని ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో కొలువుదీర్చి గ్రామోత్సవం నిర్వహించారు. భక్తులకు అన్నదానం, తీర్థ ప్రసాదాలు పంచిపెట్టారు.

## మొక్కుబడిగా ఖరీఫ్ సాగుకు సమాయత్తం కార్యక్రమం

### రైతులు లేని సమావేశాలు ఎందుకని నిలదీత

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ఖరీఫ్ సాగులో భాగంగా రైతులకు ఎన్నో విలువైన సలహాలు, సూచనలు ఇవ్వాల్సిన వ్యవసాయ అధికారులు మొక్కుబడి సమావేశాలతో మమ అనిపిస్తున్నారు. జిల్లా వ్యవసాయ అధికారిని ఉమామహేశ్వరమ్మ అధ్యక్షతన నిర్వహించిన ఖరీఫ్ సాగుకు సన్నద్ధత అవగాహన కార్యక్రమానికి రైతులు కరువయ్యారు. పట్టుమని పదిమంది రైతులు కూడా లేకుండానే కేవలం వ్యవసాయ సిబ్బందితో కార్యక్రమాన్ని ముగించేశారు. రైతులు లేకుండానే సాగుకు సన్నద్ధత ఎవరిని ఉద్ధరించేందుకని, పలు గ్రామాల నుంచి సొంత పనుల కోసం కార్యాలయాల వద్ద ఉన్న కొంతమందిని హాజరు పరిచి సాగుకు సన్నద్ధత సలహాలు ఇస్తే సరిపోతుందా అని సిపిఎం మండల కార్యదర్శి మధుసూదన్, పలువురు రైతులు వ్యవసాయ అధికారులను నిలదీశారు. రైతుల ప్రశ్నలకు సమాధానం ఇవ్వలేని వ్యవసాయ అధికారులు తమ ఆక్రోశాన్ని ఆర్ బి కే సిబ్బందిపై ప్రదర్శించారు. కనీసం మీడియాకు సమాచారం ఇవ్వలేదన్న విమర్శలు వ్యక్తం అయ్యాయి. చేసేదిలేక తూతూ మంత్రంగా సమావేశాన్ని పూర్తి చేశారు. జిల్లా వ్యవసాయ అధికారిని ఉమామహేశ్వరమ్మ ఖరీఫ్



సీజన్లో గ్రామాల వారీగా పంటల సాగు వివరాలు అడిగి తెలుసుకున్నారు.

అదేవిధంగా ఫర్టిలైజర్ వివరాలను అడిగి, రైతుల అడిగిన ప్రశ్నలకు సలహాలు సూచనలు ఇచ్చారు. డి ఆర్ సి ఏ డి ఏ శైలజ మాట్లాడుతూ ఖరీఫ్లో సాగు చేసే ఫలితాల వివరాలు తెలుపుతూ, వాటి విత్తన మోతాదులను రైతులకు వివరించారు. కృషి విజ్ఞాన కేంద్రం ఏవో మల్లికార్జున మాట్లాడుతూ పురుగు మందులు, పంటల తెగుళ్ల పట్ల అవగాహన కల్పించి, మందులను ఎంత మోతాదులో వేసుకోవాలో అన్న విషయాన్ని రైతులకు కూలంకుశంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏ డి ఏ పద్మజ, ఏవో శుభకర్, రైతు భరోసా కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.



## ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు చేయించిన దగ్గుపాటి ప్రసాద్

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** హనుమాన్ జయంతిని పురస్కరించుకొని అనంతపురం నగరంలోని కోర్ట్ రోడ్డు అభయాంజనేయ స్వామి దేవాలయం, మారుతి నగర్ ఆంజనేయస్వామి దేవాలయాల్లో కూటమి అభ్యర్థి దగ్గుపాటి వెంకట ప్రసాద్ కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ రుత్వికులు దగ్గుపాటి కుటుంబ సభ్యులను ఆశీర్వదించి తీర్థప్రసాదాలను అందజేశారు.



## ఇద్దరి అరెస్టు... 19 బాక్సుల కర్నాటక మద్యం, ఆటో వాహనం స్వాధీనం

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ గౌతమిసాలి ఆదేశాలతో అనంతపురం సెబ్ పోలీసులు భారీగా కర్నాటక మద్యం పట్టుకున్నారు. సెబ్ అదనపు ఎస్పీ జి.రామకృష్ణ పర్యవేక్షణలో...



అనంతపురం సెబ్ సి.ఐ యల్లయ్య వారి సిబ్బందితో కలిసి అనంతపురము టౌన్ వికలాంగుల కొట్టాలకు చెందిన దేవరకొండ చంద్ర మరియు మాల జెన్ వద్ద నుండి 05 కర్నాటక మద్యం బాక్సుల్లో480 టెట్రా పాకెట్లు సీజ్ చేయడమైనది . తదుపరి కూడేరు మండలము మరుట్ల-2 గ్రామానికి చెందిన ఎరుకల శివయ్య వద్ద ఆటో లో తరలిస్తున్న 14 కర్నాటక మద్యం బాక్సులు నందు 1344 టెట్రా పాకెట్లు మరియు ఆటో ను సీజ్ చేయడమైనది. సీజ్ చేసిన మొత్తము 19 కర్నాటక మద్యం బాక్సుల్లో 1824 టెట్రా పాకెట్లు ఉన్నాయి. వీటి విలువ రూ. 1,23,120 ఉంటుంది. కూడేరు, అనంతపురము చుట్టుపక్కల అధిక ధరలకు విక్రయించడానికి అక్రమంగా తరలిస్తుండగా పట్టుబడ్డారని సి.ఐ యల్లయ్య తెలిపారు.



## అన్నార్థుల ఆకలి తీర్చడానికి మేము సైతం అంటున్న 'ఆకలి బంధం స్వచ్ఛంద సేవా సంస్థ'

**గుమ్మగట్ట, మేజర్ న్యూస్ :** ఆకలి బంధం స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు అనంతపురం సిరివాటి వన్నూరు, భార్థిక మారేష్, మోతి శంకర్, కే.ఎమ్. పెన్నయ్య, గోనాభావి ఆనంద్ ఆధ్వర్యంలో ప్రతి నెల 1వ తేది మరియు 15వ తేది ఫుడ్ ఛాలంజ్ అంటూ ఓ గొప్ప ఆలోచనతో శనివారం రాయదుర్గం పట్టణంలోనే రోడ్ల ప్రక్కన, గుళ్ళ దగ్గర, ఓ పూట అన్నం కోసం ఎదురుచూస్తున్నటువంటి యాచకులకు నిరాశ్రయులకు, అల్పాహారం అందించడం జరిగింది. అనంతరం రాయదుర్గం నాగయ్య మాట్లాడుతూ ఆకలి బంధం ఆధ్వర్యంలో మేము నిర్వహిస్తున్న ఎన్నో సేవా కార్యక్రమాలలో ప్రత్యక్షంగా, పరోక్షంగా ప్రోత్సాహన్ని అందిస్తున్నటువంటి (వి ట్రస్ట్)వ్యవస్థాపక అధ్యక్షులు ఎమ్ విజయ్ కుమార్ ఈరోజు మా కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషం అన్నారు. అలాగే రోజులో ఓ పూట అన్నం కోసం ఎంతోమంది ఎదురు చూస్తుంటారు అలాంటి వారి కొంతమంది ఆకలైన తీర్చాలానే ఆలోచనతో ప్రతి నెల 1వ తేది, 15వ తేది ఫుడ్ ఛాలెంజ్ అంటూ ఆహారం అందించడం జరుగునన్నారు.

## వ్యక్తి ఆత్మహత్యాయత్నం

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** జిల్లాలోని నార్పల మండల కేంద్రానికి చెందిన బ్రహ్మయ్య అనే వ్యక్తి సూపర్ వాస్మోల్ తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడిన సంఘటన శనివారం రాత్రి చోటు చేసుకుంది. దీంతో గమనించిన స్థానికులు అతనిని అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## స్కూల్ కాంపౌండ్ కోసం రూ.60వేలు విరాళమందించిన మాజీ జెడ్పిటిసి నాగిరెడ్డి దంపతులు

**కనేకల్లు, మేజర్ న్యూస్ :** స్కూల్ కాంపౌండ్ నిర్మాణం కొరకు కనేకల్ మండలం గేనిగేర గ్రామానికి చెందిన మాజీ జెడ్పిటిసి సభ్యుడు నాగిరెడ్డి 60వేలు రూపాయలు విరాళం అందించారు.



బొమ్మనహాళ్ మండలం సింగేపల్లి గ్రామంలో స్కూల్ కాంపౌండ్ నిర్మాణం కొరకు 60వేల రూపాయలను కనేకల్ మాజీ జెడ్పిటిసి నాగిరెడ్డి, భార్య పాటిల్ విజయలక్ష్మి ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో సింగే పల్లి సాయిబాబా, సింగేపల్లి దేవన్న, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




## యువత పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండాలి
### - వైద్యాధికారి డాక్టర్ పావని

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** యువతీ యువకులు పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండాలని వైద్యాధికారి డాక్టర్ పావని తెలిపారు. మండల పరిధిలోని రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో శనివారం పొగాకు వ్యతిరేక దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాధికారి డాక్టర్ పావని పొగాకు ఉత్పత్తులు వాడకం వలన కలిగే దుష్ప్రభావాల పట్ల అవగాహన కల్పించారు. పొగాకు ఉత్పత్తులైన బీడీ, సిగరెట్, గుట్కా, ఖైని ఇలాంటివి అలవాటు చేసుకుంటే అవి ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతాయని గుర్తు చేశారు. వీటి వలన ఎన్నో రకాలైన క్యాన్సర్లు, శ్వాసకోశ వ్యాధులు, దంత సమస్యలు, గుండె జబ్బులు, సెక్సువల్ సమస్యలు సంక్రమిస్తాయని అవగాహన కల్పించారు. దీర్ఘకాలంగా పొగాకు ఉత్పత్తుల వినియోగం వలన శరీరంలో వ్యాధి నిరోధక శక్తి తగ్గి డయాబెటిస్ లాంటి జబ్బులు బారిన పడాల్సిన పరిస్థితి ఎదురవుతుందని తెలిపారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి గ్రామంలోని ప్రధాన వీధుల్లో పొగాకు వ్యతిరేక దినోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ నాగ రంగయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్ఎండి షఫీ, హెల్త్ సూపర్వైజర్లు శేఖర్, స్వర్ణలత, ఫార్మసిస్ట్ మంగమ్మ, సిహెచ్ఓ భారతి, సిఓ భగవాన్ దాస్, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.



## పోలీసుల ఆధీనంలో... కౌంటింగు జరిగే జెఎన్టీయు, పరిసరాలు

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ గౌతమిసాలి నేతృత్వంలో ఈరోజు భారీ ఎత్తున ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఫ్లాగ్ మార్చ్ లో ముఖ్య అతిథిగా పాల్గొని చట్ట వ్యతిరేక శక్తులకు హెచ్చరికలు... ప్రజల్లో జిల్లా ఎస్పీ భరోసా కల్పించారు. కౌంటింగు ముగిసే వరకు జెఎన్టీయు, పరిసరాలు పోలీసుల గుప్పిట్లో ఉన్నాయనే సంకేతాలు వెళ్లేలా కొనసాగిన ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించి చట్ట వ్యతిరేకంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవు అని హెచ్చరించారు. జెఎన్టీయు చుట్టూ సుమారు 5 కిలో మీటర్ల మేర కొనసాగిన కవాతు నిర్వహించారు. కౌంటింగు వేళ... గొడవలు, అల్లర్లు జోలికెళ్లి జీవితాలు నాశనం చేసుకోవద్దని సూచనలు చేశారు. ప్రతీ ఒక్కరూ ఎన్నికల నియమ నిబంధనలు పాటించి పోలీసులతో సహకరించాలని ఎస్పీ పిలుపు ఇచ్చారు. జెఎన్టీయు, పరిసరాలలో 144 సెక్షన్ ఉత్తర్వులు అమలులో ఉన్నాయని... ప్రజలు గూమిగూడటం చట్టవిరుద్ధం అని తెలిపారు. 30 పోలీసు యాక్టు అమలులో భాగంగా జెఎన్టీయు, పరిసరాలలో ర్యాలీను, విజయోత్సవాలు నిర్వహించరాదు. కౌంటింగు కేంద్రం చుట్టూ 3 కిలో మీటర్ల పరిధి రెడ్ జోన్ కింద ప్రకటించామని... దీనిప్రకారం ఎవరూ డ్రోన్లు ఎగురవేయరాదు అని తెలిపారు.

**ఫ్లాగ్ మార్చ్ కొనసాగిన ప్రాంతాలు :** స్థానిక జెఎన్టీయు ప్రధాన ద్వారం నుండీ ప్రారంభమై సూపర్ స్పెషాల్టీ ఆసుపత్రి క్రాస్ , బైరవ నగర్, ప్రసన్నాయపల్లి పంచాయతీ కార్యాలయం, ఎల్ ఆర్ జి స్కూల్, చిన్మయనగర్ పాలిటెక్నిక్ కళాశాల, తిరిగి జెఎన్టీయు వరకు ఫ్లాగ్ మార్చ్ కొనసాగింది.

**పాల్గొన్న అధికారులు, సిబ్బంది :**



అనంతపురం డీఎస్పీ టి.వి.వి ప్రతాప్ , ఏ.ఆర్ డీఎస్పీ మునిరాజ, గ్రేహౌండ్స్ డీఎస్పీలు, ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ డీఎస్పీలు మరియు బలగాలు, సి.ఐ లు రెడ్డెప్ప, ధరణీకిశోర్, నారాయణరెడ్డి, ఆర్ ఐ లు రెడ్డెప్పరెడ్డి, రాముడు, మధు, అనంతపురం పిటిసి అధికారులు, స్పెషల్ పార్టీ పోలీసులు, నగర పోలీసు సిబ్బంది, ఫైర్ సిబ్బంది మరియు వజ్ర, వాటర్ కేనన్ మరియు ఫైర్ శాఖ వాహనాలు పాల్గొన్నాయి.

## వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి పల్లకి సేవ



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి పల్లకీ సేవ అత్యంత వైభవంగా, మేళ తాళాలు మంగళ వాయిద్యాలు నడమ వేడుకగా నిర్వహించారు. ఆలయ అధికారి కె. విజయ్ కుమార్ ఆదేశాల మేరకు ఆలయ ప్రధాన అర్చకులు ద్వారకానాథ్ చార్యుల పర్యవేక్షణలో అర్చకులు మయూరం బాలాజీ చార్యులు శనివారం వేకువ జామునే నరసింహ స్వామి మూలమూర్తికి విశేష పూజలు జరిపారు. స్వామివారికి పంచామృత అభిషేకం, సుగంధ పుష్పాల అలంకరణ, విశేష అర్చనలు, విశిష్ట పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు స్వామి దర్శన భాగ్యం కల్పించి వారికి తీర్థ ప్రసాదాలను అందజేశారు. సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవారి ఉత్సవమూర్తులను పట్టు వస్త్రాలతో అందంగా అలంకరించి పల్లకిపై కొలువు దీ ర్చారు . ఉత్సవ మూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవారిని భాజా భజంత్రీల నడుమ ఆలయము చుట్టూ ప్రదర్శనలు జరిపారు. తదుపరి స్వామివారికి ప్రాకారోత్సవం నిర్వహించి, ఉత్సవమూర్తులను భక్తుల దర్శనార్థం ఆలయ ముఖమండపం లో కొలువు దీ ర్చారు. మధ్యాహ్నం స్వామి దర్శనార్థం హాజరైన సమస్త భక్త జనానికి అన్నదాన సంతర్పణ కావించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు గుండురావు, సత్య, రామకృష్ణ, సాయి శ్రీనివాస్, ఆలయ సిబ్బంది మారుతి ప్రసాద్, దీపక్, రామకృష్ణ, రాఘవేంద్ర, దండా వెంకటేశులు, నరసింహులు, నాగేంద్ర, సమస్త భక్తులు పాల్గొన్నారు.

## కౌంటింగ్ సజావుగా నిర్వహించేందుకు అభ్యర్థులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలి

▸▸ మొదటి పేజీ తరువాయి

అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్ లో కౌంటింగ్ చేపట్టడం జరుగుతుందన్నారు. జూన్ 4వ తేదీన ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రక్రియ మొదలవుతుందన్నారు. సాధారణ ఎన్నికల కౌంటింగ్ కోసం ఎన్నికల కమీషన్ జిల్లాకు ముగ్గురు పరిశీలకులను నియమించడం జరిగిందని, అనంతపురం అర్బన్, రాప్తాడు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి ఎన్నికల పరిశీలకులుగా మనీష్ సింగ్ , ఉరవకొండ, కళ్యాణ దుర్గం, శింగనమల అసెంబ్లీ నియోజకవర్గాలకి సంబంధించి ఎన్నికల పరిశీలకులుగా సి.అజయ్ నాథ్ ఝ , రాయదుర్గం, తాడిపత్రి, గుంతకల్లు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి అజయ్ కుమార్ ను కౌంటింగ్ అబ్జర్వర్లుగా నియమించడం జరిగిందని, అబ్జర్వర్లు ఆదివారం జిల్లాకు చేరుకుంటారన్నారు. కౌంటింగ్ కు ఒక గంట ముందు స్ట్రాంగ్ రూమ్ ఓపెన్ చేయడం జరుగుతుందని, మంగళ వారం ఉదయం 06:30 గంటల తర్వాత అభ్యర్థులు , చీఫ్ ఏజెంట్లు అందుబాటులో ఉండాలన్నారు. తాడిపత్రి ఆర్.ఓ రాంభూపాల్ రెడ్డి ఆరోగ్యం బాగాలేక బీపీ విపరీతంగా పెరిగి సెలవు పెట్టడం జరిగిందని, ఆయన స్థానంలో తాడపత్రి రిటర్నింగ్ అధికారిగా శిరీషను ప్రభుత్వం నియమించిందన్నారు. ఓట్ల లెక్కింపులో మొదట పోస్టల్ బ్యాలెట్ ని లెక్కించడం జరుగుతుందని, అనంతరం 30 నిమిషాల తర్వాత ఈవీఎం కౌంటింగ్ మొదలవుతుందని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ కు సంబంధించి ఎలక్షన్ కమిషన్ లేటెస్ట్ సూచనలను జారీ చేసిందన్నారు. అభ్యర్థులకు, ఏజెంట్లకు జేఎన్టీయూలోని మూడు బ్లాక్స్ వద్ద కౌంటర్లు ఏర్పాటు చేసి ప్యాక్డ్ ఫుడ్ అందించడం జరుగుతుందని, అందులో బ్రేక్ ఫాస్ట్, స్నాక్స్, లంచ్ ఉంటుందని, పేమెంట్ బేసెస్ లో ఫుడ్ అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. ఎన్నికల కమీషన్ నిబంధనల మేరకు శనివారం సాయంత్రం 5 గంటలలోపు ఏజెంట్ల నియామకానికి పేర్లు నమోదు చేసుకోవాలని, 5 గంటల తర్వాత ఎవరు పేర్లు ఇచ్చినా ఐడి కార్డు ఇవ్వడానికి వీలు ఉండదన్నారు. నాలుగవ తేదీ ఏజెంట్లంతా ఉదయం 7 గంటలలోపు కౌంటింగ్ హాల్ లోపల ఉండాలన్నారు. అభ్యర్థులు, రాజకీయ ప్రతినిధులకు ఎప్పటికప్పుడు సమావేశాలు పెట్టి ఎన్నికలకు సంబంధించిన అన్ని వివరాలు అందిస్తున్నామని, క్రమశిక్షణతో ఉండే వారిని ఏజెంట్లుగా ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి ఒక్కరూ ఎన్నికల అధికార యంత్రాంగంపై నమ్మకం ఉంచాలన్నారు. కౌంటింగ్ గది ఎన్నికల కమీషన్ పరిధిలో ఉంటుందని, అభ్యర్థులు ఎలాంటి ఇబ్బందులు కలిగించకుండా ప్రవర్తించాలని, ఏవైనా ఇబ్బందులు కలిగిస్తే, వాయిస్ రైజ్ చేసినా బయటికి తీసుకెళ్లడం జరుగుతుందని, ఎలాంటి సమస్య లేవనెత్త రాదన్నారు. కౌంటింగ్ సజావుగా నిర్వహించేందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేశామని, కౌంటింగ్ సిబ్బందికి అన్ని శిక్షణలు ఇచ్చామని, అన్ని రకాల సందేహాలను నివృత్తి చేశామన్నారు. కౌంటింగ్ గదిలో సీటింగ్ ఏర్పాట్లను చేపట్టామని, ఎండ తీవ్రత వల్ల టవర్ ఏసీలు ఏర్పాటు చేశామని, కారిడార్లలో తాగునీరు ఏర్పాటు చేశామన్నారు. అభ్యర్థులు గెలిచిన తర్వాత అందుబాటులో ఉండాలని, వారికి సర్టిఫికెట్ అందించడం జరుగుతుందన్నారు. కౌంటింగ్ అనంతరం ఈవీఎంలను గోడౌన్ లో భద్రపరచాల్సి ఉందని, అందులో అందరి భాగస్వామ్యం ఉందని, అందరూ సహకరించాలన్నారు. ఎన్నికల నిబంధనల ప్రకారం కౌటింగ్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహిస్తామని, ఇందుకు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, డిఆర్ఓ జి.రామకృష్ణారెడ్డి, పార్లమెంటరీ నియోజకవర్గం ఏఆర్ఓ రమేష్ రెడ్డి, నోడల్ అధికారి నరసింహారావు, తెలుగుదేశం పార్టీ ఎంపీ అభ్యర్థి అంబికా లక్ష్మీనారాయణ, బహుజన సమాజ్ పార్టీ అభ్యర్థి బి.నారాయణప్ప, కాంగ్రెస్ పార్టీ చీఫ్ ఏజెంట్ ఎంఎండి ఇమామ్ వలీ, వైఎస్ఆర్సిపి ఎన్నికల ఏజెంట్ ఎం.రమణ, జై భీమ్రావు భారత్ పార్టీ అభ్యర్థి చిన్న రామప్ప నాయక్, స్వతంత్ర అభ్యర్థులు కేతిరెడ్డి రఘునాథరెడ్డి, వడ్ల కేశవయ్య, స్టాండింగ్ కమిటీ మెంబర్లైన బిజెపి ప్రతినిధి ఈశ్వర ప్రసాద్, టిడిపి ప్రతినిధి చెరుకుతోట పవన్ కుమార్, రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఏజెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

### కౌంటింగ్ సిబ్బందికి
## రెండవ విడత ర్యాండమైజేషన్

▸▸ మొదటి పేజీ తరువాయి

ప్రకారం కౌంటింగ్ సిబ్బందికి నియామక ఉత్తర్వులను సంబంధిత నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారుల ద్వారా అందివ్వడం జరుగుతుందన్నారు. కౌంటింగ్ సిబ్బందికి ఆయా నియోజకవర్గ స్థాయిలో సంబంధిత రిటర్నింగ్ అధికారుల సమక్షంలో ఓట్ల లెక్కింపు ప్రక్రియకు సంబంధించిన శిక్షణను కూడా ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆదివారం మధ్యాహ్నం రెండు గంటల నుండి రెండు కౌంటింగ్ కేంద్రాలలో సంబంధిత రిటర్నింగ్ అధికారి సమక్షంలో శిక్షణా తరగతులకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. శిక్షణ తరగతులకు గైర్హాజరు అయిన సిబ్బంది పై ప్రజాప్రాతినిధ్య చట్టం -1951 ప్రకారము కఠిన చర్యలు తీసుకోడం జరుగుతుందన్నారు. త్వరలో 3వ ర్యాండమైజేషన్ నిర్వహించి ఏ టేబుల్ లో కౌంటింగ్ నిర్వహించాలో తెలపడం జరుగుతుందన్నారు.



## 16వ రోజుకు చేరుకున్న వేసవి శిక్షణ శిబిరాలు

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా గుంతకల్లు శాఖ గ్రంథాలయం నందు వేసవి శిక్షణ శిబిరాలు 16వ రోజు గ్రంథాలయాధికారి పి కమ్మన్న ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. శనివారం 16వ రోజు శిక్షణలో భాగంగా శిక్షకులు సుప్రసిద్ధ చిత్రకారుడు కె శ్రీధర్ చేత చిత్రలేఖనంలో మెలకువలను నేర్పించడమైనది. డాన్స్ మాస్టర్ రమేష్ ద్వారా పిల్లలకు డాన్స్ లో మెలకువలు నేర్పించడం జరిగింది. సహ గ్రంథాలయ అధికారిని ఎమ్ హేమలత ద్వారా పిల్లలకు తెలుగులో వ్యాకరణము చదవడం నేర్పించడమైనది. పిల్లల ఉత్సాహం కోసం క్యారం బోర్డు, చెస్ ఆడించడమైనది. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది సహ గ్రంథాలయ అధికారిని ఎమ్ హేమలత, సి రాము రికార్డ్ అసిస్టెంట్ మరియు పాఠకులు పాల్గొన్నారు.



## గర్భిణులు ప్రభుత్వ ఆసుపత్రిలోనే
# ప్రసవం చేయించుకోవాలి
### - విద్యాధికారి డాక్టర్ తేజస్వి

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** గర్భవతులు ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం చేయించుకోవాలని, దీంతో తల్లితోపాటు శిశువు సురక్షితంగా ఉండేందుకు అవకాశం ఉంటుందని వైద్యాధికారి డాక్టర్ తేజస్వి తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని వజ్రకరూరు మండలం కొనకొండ్ల సామాజిక ఆరోగ్య కేంద్రంలో శనివారం గర్భవతులకు ఆరోగ్య విషయాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించగా డాక్టర్ తేజస్వి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వైద్యాధికారి మాట్లాడుతూ ఆరోగ్యమైన శిశువు కొరకు అన్నీ కలిపిన పౌష్టికాహారం తీసుకుంటే మేలన్నారు. తాజా ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, మాంసం, పప్పు, చేపలు లాంటివి ఆహారంగా తీసుకుంటే శ్రేయస్కరమన్నారు. మొదటి ఆరు నెలలు ... నెలకొకసారి , ఏడు ,ఎనిమిది నెలల్లో నెలకు రెండుసార్లు, తొమ్మిదో నెలలో వారానికి ఒకసారి వైద్య పరీక్షలు అవసరమని సూచించారు. సొంతంగా మందులు వాడడం, ఎక్సరేలు తీయించుకోవడం మానుకోవాలని చెప్పారు. గర్భం దాల్చిన స్త్రీలు నిత్యం సంతోషంగా గడపాలని, దీంతో పుట్టబోయే శిశువు కూడా అలాగే ఉంటుందని గుర్తు చేశారు.ఎత్తు మడమల చెప్పులు వాడరాదని, మొదటి మూడు నెలలు, చివరి నెలలో దూర ప్రయాణాలు, కారు, స్కూటరు నడపడం చేయరాదని అవగాహన కల్పించారు. రాత్రి సమయంలో 8 నుంచి 10 గంటలు, పగలు ఒక గంట నిద్ర లేదా విశ్రాంతి అవసరమన్నారు. నిద్ర సమయంలో ఒక పక్కకు తిరిగి పడుకోవాలి, ( వీలైతే ఎడమ వైపు ) స్త్రీలు గర్భము దాల్చిన మూడు మాసముల తరువాత, ప్రసవించిన మూడు నెలల వరకు యోగ విద్యకు దూరంగా ఉండాలని తెలిపారు. ఉదయం నడక అనుసరిస్తే మంచిదన్నారు. రక్తస్రావము, ఉమ్మనీరు పోవడం, శిశువు కదలిక తగ్గినట్లు అనిపించినప్పుడు, కడుపు నొప్పి వచ్చినా వెంటనే డాక్టర్లు సంప్రదించాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విద్యా బోధకులు సత్యనారాయణ, ఆరోగ్య కార్యకర్త బాబావలి, ఏఎన్ఎం లు పద్మావతి, భవ్య, ఉష, మౌనిక, ఎం ఎల్ హెచ్ పి శ్రావణి, లక్ష్మీకాంతమ్మ, వైద్య ఆరోగ్య సిబ్బంది, గర్భిణీలు పాల్గొన్నారు.

## డిసిఈబి అవినీతి అక్రమాలపై
# విచారణ జరిపించాలి
### అనంత సంకల్పం మెటీరియల్ పేరుతో లక్షల రూపాయలు దోపిడీ

**జిల్లాలో ప్రవేట్ పాఠశాలలో ఎఫ్ఏ 1, ఎఫ్ఏ2,ఎస్ఏ 1,ఎస్ఏ 2 పరీక్షల కోసం ఒక విద్యార్థి నుండి 200 వసూలు చేసిన డిసిఈబి**

**డిసిఇబి బోర్డ్ కార్యదర్శి పురుషోత్తం బాబును సస్పెండ్ చేయాలి**

**ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో డీఈఓ కి వినతి**



ఏటీపీ డిసిఇబి కార్యదర్శి పురుషోత్తమును సస్పెండ్ చేయాలని ఆందోళన చేస్తున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** డిసిఈబి లో జరిగిన అక్రమాలపై విచారణ జరిపించాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారి డీఈఓ వరలక్ష్మి కి వినతి పత్రం సమర్పించారు. ఈ సంద ర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రమణయ్య కుల్లయ్య స్వామి మాట్లాడుతూ.. జిల్లా కామన్ ఎగ్జామినేషన్ బోర్డు 2023 - 24 సంవత్సరంలో పదవ తరగతి విద్యార్థులకు అనంత సంకల్పం మెటీరియల్ కి సంబంధించి లక్షల రూపాయలు సేకరిం చారు. కానీ విద్యార్థులకు సకాలంలో మెటీరియల్ అందించలేదని తెలిపారు. అనంత సంకల్పం కోర్సు ప్రతి సంవత్సరం 100 రోజులు ఉన్న వాటిని ఈసారి 70 రోజులకు కుదించినా కూడా చాలా ప్రభు త్వ విద్యాసంస్థలకు అనంత సంకల్పం మెటీరియల్ అందలేదు. ఇటీ వల విడుదలైన పదవ తరగతి ఫలితాలలో అనంతపురం జిల్లాకు 24వ స్థానానికి పరిమితమయింది. దీనిపైన తప్పుడు నివేదికలు తప్పుడు లెక్కలు చూపించి కొన్ని లక్షల రూపాయలు స్వాహా చేశారని ఆరోపించారు. అదేవిధంగా ప్రైవేట్ విద్యాసంస్థలలో చదువుతున్న విద్యార్థులతో ఎఫ్ఏ వన్ ఎఫ్ ఏ 2 ఎస్ఏ 1ఎస్ ఏ 2 పరీక్షల కోసం జిల్లాలో 650 ప్రైవేట్ పాఠశాలల్లో ఒక్కో విద్యార్థి నుంచి 200 రూపాయలు వసూలు చేశారు. దీనిని డిసిఇబి ఖాతాకి చెల్లించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నూరు రూపాయల నుంచి 150 రూపాయలు మాత్రమే వసూలు చేయాలి. కానీ పాఠశాలల నుంచి అధికంగా వసూలు చేశారు. ఇంత ఎక్కువ సొమ్మును వసూలు చేసినా కూడా విద్యార్థులకు సంబంధించిన పరీక్షలలో మార్కులు అప్లోడ్ చేయకుండా డిసిఇబి వారు నిర్లక్ష్యం చేశారు. తక్షణమే డిసిఇబి కార్యదర్శిగా ఉన్న పురుషోత్తం బాబును విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. అదే విధంగా అనంత సంకల్పం మెటీరియల్ ముద్రలో మార్కుల అప్లోడ్ లో జరిగిన అవినీతి అక్రమాల పైన విచారణ జరిపించి డిసిఇబి బోర్డ్ కార్యదర్శి పురుషోత్తం బాబు పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలకు శ్రీకారం చుడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్షులు మంజునాథ్ నాయకులు పవన్ రారాజు హర్ష తదితరులు పాల్గొన్నారు.

# కన్సల్టెన్సీల కాసుల కక్కుర్తి

▸▸ మొదటి పేజీ తరువాయి

### బలవంతపు చేరికలతో మనోవేదన..

వాస్తవానికి పాలిటెక్నిక్ లేదా బీటెక్ లో చేరేందుకు ఉమ్మడి అనంత జిల్లాలోనే మంచి కళా శాలలో చేరేందుకు సరిపడా ర్యాంకు లేదా మార్కులు వచ్చిన కన్సల్టెన్సీలు తమ కమీషన్ కోసం ఎక్కడో దూరాన ఉన్న జిల్లాల్లో ఏమాత్రం ప్రమాణా లు లేని కళాశాలలో సీటు వచ్చేలా చేయడంతో బలవంతపు చేరికలతో విద్యార్థులు వారి తల్లిదండ్రులు మనోవేదనకు గురవుతున్నారు.

### ఇదేమని అడిగితే.. బెదిరింపులు సర్టిఫికెట్లు ఇచ్చేందుకు భారీ మొత్తంలో డిమాండ్..

మా అబ్బాయి లేదా అమ్మాయి కు వచ్చిన ర్యాంక్ / మార్కులకు ఉమ్మడి అనంత జిల్లాలోని ఫలానా కళాశాలలో సీట్ వస్తుంది. అయినప్పటికీ మీరు ఇతర జిల్లాల్లోని కళాశాలల ఆప్షన్ పెట్టారని ప్రశ్నిస్తే కన్సల్టెన్సీల యాజమాన్యాలు బెదిరింపులకు దిగుతున్నాయని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. తమ సర్టిఫికెట్లు తమకు ఇవ్వాలని కోరితే కోర్స్ మొత్తం ఫీజు చెల్లించి తీసుకెళ్లాలని హుకుం జారీ చేస్తున్నారు. ఫలితంగా రెండవ కౌన్సిలింగ్ లో కూడా సీటు పొందేందుకు అవకాశం లేకుండా విద్యార్థుల జీవితాలను నాశనం చేస్తున్నాయి ఈ కన్సల్టెన్సీ లు. ఈ కన్సల్టెన్సీల వ్యవహారం గురించి మేజర్ న్యూస్ ఆరాధిస్తే ఓ కన్సల్టెన్సీ కి సంబంధించి వారి వెనకాల ఖాకీలు ఉన్నట్లు తెలిసింది. మరి వారెవ్వరు అన్నది మేజర్ న్యూస్ పరిశోధనాత్మక మరో కథనంలో.

### విశ్వవిద్యాలయమే హెల్ప్ లైన్ ఏర్పాటు చేస్తుంది.. కన్సల్టెన్సీలకు అనుమతులు లేవు..



విద్యార్థులకు మెరుగైన అవగాహన కల్పించి వారి ర్యాంక్ లేదా మార్కులకు తగ్గ కళాశాలలో సీటు వచ్చే విధంగా విశ్వవిద్యాలయమే హెల్ప్ లైన్ లేదా డెస్క్ లు ఏర్పాటు చేస్తుంది. విద్యార్థులు ఎవరు ప్రైవేట్ కన్సల్టెన్సీ లను సంప్రదించాల్సిన అవసరం లేదు. అసలు వాటికి ఎలాంటి అనుమతులు కూడా ఉండవు. ఇప్పటికే వన్టౌన్ పోలీసులకు జేఎన్టీయూ విశ్వవిద్యాలయం తరఫున సమాచారం ఇచ్చాం. ఇక తదుపరి చర్యలు పోలీసులు తీసుకోవాల్సి ఉంటుందని జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య శశిధర్ పేర్కొన్నారు.

**ఆచార్య శశిధర్, జేఎన్టీయూఏ రిజిస్ట్రార్**



## శ్రీ నెట్టికంటి అంజయ్యకు
# విశేష పుష్పాలంకరణ

▸▸ మొదటి పేజీ తరువాయి

తదుపరి బలిహరణ, పూర్ణాహుతి, కలశోద్వాసన మహా దాశిర్వాచనము, తీర్థ ప్రసాద వితరణ మరియు సాయంత్రం 5:30 నిమిషాలకు శ్రీ స్వామి వారి ఉష్ఠ వాహనము (ఒంటె వాహనంపై) ప్రాకారోత్సవము నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఆలయ ఉపకమిషనర్ మరియు కార్యనిర్వాణాధికారి, ధర్మకర్తల మండలి చైర్మన్ మరియు సభ్యులు, ఆలయ అధికారులు, వేద పండితులు, అర్చకులు, దాతలు, భక్తులు పాల్గొన్నారు.



**అన్నదానంకు విరాళం :** అనంతపురం జిల్లా ఉరవకొండ పట్టణ వాస్తవ్యులు ఎం బ్రహ్మేంద్ర, శ్రీమతి ఇందిర వారు శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామి దేవస్థానం శాశ్వత అన్నదానంకు రూ. 1,50,116లు (ఒకలక్ష 50వేల 116) ఆలయ అధికారులకు అందజేశారు, దాతలకు ఆలయాధికారులు శేష వస్త్రం, ప్రసాదం అందజేశారు.

## హౌసింగ్ బోర్డ్ ఆంజనేయస్వామి దేవాలయం వద్ద రక్తదాన శిబిరం...



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : హనుమాన్ జయంతి సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అనంతపురం శాఖ వారి ఆధ్వర్యంలో హౌసింగ్ బోర్డ్ కాలనీ ఆంజనేయస్వామి దేవాలయ పరిసర ప్రాంతాల్లో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆలయ కమిటీ ధర్మకర్త పరుచూరి రమేష్ బాబు, రాష్ట్రపతి అవార్డు గ్రహీత భరత్, అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ సుంకర రమేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. హనుమంతుడు సంజీవిని తీసుకొచ్చి లక్ష్మణుడి ప్రాణాలను ఆనాడు ఎలా కాపాడాడో.. అలాగే హనుమాన్ బద్దలు రక్తదానం చేసి ఎంతోమందికి ప్రాణదాతలు అయ్యారన్నారు. రక్తదాన శిబిరంలో ప్రత్యేకంగా గౌతమీ అనే స్వచ్ఛంద రక్తదానం చేసి ఎందరికో ఆదర్శంగా నిలిచారు. కార్యక్రమంలో రాష్ట్రపతి అవార్డు గ్రహీత జయ మారుతి, స్వచ్ఛంద సేవకు రఘు యాదవ్, రెడ్ క్రాస్ సిబ్బంది వాలంటీర్ సాకే రాజా, జాతీయ యువ వాలంటీర్ నందిత తదితరులు పాల్గొన్నారు.

## చిత్తశుద్ధితో పని చేయండి

▸▸ మొదటి పేజీ తరువాయి



గొడవలు జరిగి భారీగా జనాలు గుమిగూడిన సందర్భాలలో సద్దుమణచడంలో భాగంగా పోలీసు సిబ్బంది స్టోన్ గార్డులు, బాడీ ప్రొటెక్టర్స్, హెల్మెట్లు, లాఠీలు, రోప్ లు, డ్రాగన్ లైట్లు దగ్గర ఉంచుకుని విధుల్లో పాల్గొన్నారు. అధునాతన ఆయుధాలు ధరించిన కేంద్ర, రాష్ట్ర, జిల్లా పోలీసు బలగాలు మరియు వజ్ర, వాటర్ కేనన్ వాహనాలు సిద్ధంగా ఉంచుకున్నారు. అంతేకాకుండా... జనాన్ని చెదరగొట్టడం కోసం మొబైల్ పార్టీలు, స్ట్రైకింగ్ ఫోర్స్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ వాహనాలకు సైరన్ తో పాటు పబ్లిక్ అడ్రస్సింగ్ సిస్టంను ఏర్పాటు చేసుకున్నారు. శాంతిభద్రతలకు విఘాతం ఏర్పడే పరిస్థితులు, ఎన్నికల ప్రక్రియకు ఆటంకం కలిగే సందర్భాలు, అల్లర్లు గొడవలు హింసాత్మక ఘటనల సమయాలలో పరిస్థితులను అదుపులోకి తీసుకురావడానికి పోలీసులు వినియోగించే గ్యాస్ గన్లు, యాంటీ రైట్ గన్ లు, ప్లాస్టిక్ పిల్లెట్స్, బాలిస్టిక్ క్యాట్రిడ్జిలు కూడా రిహార్సల్స్ సందర్భంగా సిద్ధంగా ఉంచుకున్నారు.

# ఓట్ల లెక్కింపు కోసం ఏర్పాట్లు పూర్తి

**- జిల్లా కలెక్టర్ , జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్ కుమార్.వి**

**- కౌంటింగ్ కోసం పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశాం - జిల్లా ఎస్పీ గౌతమి శాలి**





అనంతపురం, మేజర్ న్యూస్ : సాధారణ ఎన్నికల కౌంటింగ్ కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ , జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్ కుమార్.వి (ఐఏఎస్) స్పష్టం చేశారు. శనివారం అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సాధారణ ఎన్నికలు - 2024 లో భాగంగా కౌంటింగ్ ఏర్పాట్లు, బందోబస్తు, తదితర అంశాలపై జిల్లా ఎస్పీ గౌతమి శాలితో కలిసి జిల్లా కలెక్టర్ , జిల్లా ఎన్నికల అధికారి ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ , జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఈనెల 4వ తేదీన ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రక్రియ మొదలవుతుందన్నారు. జేఎన్టీయూ ఆవరణంలోని మూడు బ్లాక్ లలో కౌంటింగ్ ప్రక్రియ జరుగుతుందని, మెయిన్ భవనంలో తాడిపత్రి, గుంతకల్, రాయదుర్గం అసెంబ్లీ నియోజక వర్గాలు , పార్లమెంట్ పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ ప్రక్రియ ఉంటుందని, ఈసిఈ బ్లాక్ లో రాప్తాడు, అనంతపురం అర్బన్, అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్ లో ఉరవకొండ, కళ్యాణదుర్గం, సింగనమల నియోజకవర్గాల కౌంటింగ్ జరుగుతుందన్నారు. కౌంటింగ్ కు సంబంధించి ఎన్నికల కమీషన్ 3 సాధారణ కౌంటింగ్ అబ్జర్వర్లను నియమించిందని, రాప్తాడు, అనంతపురం అర్బన్ కు సంబంధించి సాధారణ కౌంటింగ్ పరిశీలకులుగా మనీష్ సింగ్, ఉరవకొండ, కళ్యాణదుర్గం, శింగనమల అసెంబ్లీ నియోజకవర్గాలకి సంబంధించి సాధారణ కౌంటింగ్ పరిశీలకులుగా సి.అజయ్ నాథ్ ఝ, రాయదుర్గం, తాడిపత్రి, గుంతకల్లు అసెంబ్లీ నియోజక వర్గాలకు సంబంధించి అజయ్ కుమార్ ను నియమించగా, వారు ఆయా బ్లాక్లలో ఉంటారన్నారు. తాడిపత్రి ఆర్ఓ రాంభూపాల్ రెడ్డిని ఆరోగ్య రీత్యా విన్నపం చేయడం వల్ల మార్పు చేయడం జరిగిందని, తాడిపత్రి ఆర్ఓగా శిరీషను ఎన్నికల కమీషన్ నియమించడం జరిగిందన్నారు. ఉదయం 6 గంటలకు అకౌంటింగ్ కేంద్రాలకు ఎంట్రీ మొదలవుతుందని, కౌంటింగ్ ఏజెంట్లు / అభ్యర్థులు ఏడు గంటలలోపు కౌంటింగ్ భవనం లోపల ఉండాలని, ఆ తరువాత అనుమతి ఉండదన్నారు. ఉదయం ఏడు గంటలకు స్ట్రాంగ్ రూములు ఓపెన్ చేస్తామని, పోస్టల్ బ్యాలెట్ లు జేఎన్టీయూ ఆవరణంలోకి వచ్చి ఉన్నాయని, నియోజక వర్గాలకు ఈటీపీబిఎస్ వస్తున్నాయని, ఆ రోజు ఉదయం 7:59 వరకు ఎన్ని వస్తాయో వాటిని తీసుకుని కౌంటింగ్ చేయడం జరుగుతుందన్నారు. ఈటీపీబిఎస్ లను రిటర్నింగ్ అధికారుల హెడ్ క్వార్టర్స్ నుంచి మూడవ తేదీ తరలించడం జరుగుతుందని, ఈ విషయం సమావేశాలు నిర్వహించి అన్ని రాజకీయ పార్టీలకు, అభ్యర్థులకు తెలియజేశామని, వారి సందేహాలను నివృత్తి చేసామన్నారు. నాలుగో తేదీ తెల్లవారు జామున కౌంటింగ్ పర్సనల్స్ మూడవ ర్యాండమైజేషన్ చేయడం జరుగుతుందని, పోలింగ్ పర్సనల్స్ కి అన్ని రకాల శిక్షణ ఇవ్వడం జరిగిందని, పోస్టల్ బ్యాలెట్ ఎలా లెక్కింపు చేయాలి అనేది కూడా శిక్షణ ఇచ్చామన్నారు. జేఎన్టీయూలోని ఎంబీఏ భవనంలో మీడియా సెల్ ఏర్పాటు చేయడం జరిగిందని, అక్కడ నాలుగు టీవీలను ఏర్పాటు చేస్తున్నామని, 69 మందికి ఎన్నికల కమీషన్ ఆథరైజేషన్ లెటర్లు కౌంటింగ్ కోసం ఇవ్వడం జరిగిందన్నారు. కలెక్టరేట్లో కూడా మీడియా సెల్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఎన్నికల్లో గెలిచినవారు గెలుపు సంబరాలు చేయడానికి వీలులేదన్నారు.

**పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశాం**
**- జిల్లా ఎస్పీ గౌతమి శాలి**

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గౌతమి శాలి మాట్లాడుతూ కౌంటింగ్ కోసం పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. జూన్ 04న జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్ అమలు చేస్తున్నామన్నారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద పూర్తి భద్రత ఏర్పాటు చేశామని, 144 సెక్షన్ అమలు జరుగుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించడం జరిగిందని, అక్కడ మొబైల్ పార్టీలను పెట్టడం జరిగిందన్నారు. కౌంటింగ్ వేళ ఎలాంటి సంఘటనలు జరగకుండా జిల్లాలో 275 కెమెరాలను అమర్చడం జరిగిందని ,ప్రతి నియోజకవర్గంలోనూ కౌంటింగ్ రోజు ఒక డ్రోన్ ఎగురవేయడం జరుగుతుందన్నారు. ఎవరైనా ఎలాంటి సంఘటనలకు పాల్పడాలన్నా సీసీటీవీ నిఘాలో ఉన్నామన్నది గుర్తుంచుకోవాలన్నారు. ఎవరు కూడా ఎలాంటి హింసాత్మక సంఘటనలకు పాల్పడరాదన్నారు. జేఎన్టీయూ కౌంటింగ్ కేంద్రంలో టైర్ 1,2,3 బందోబస్తు ఇప్పటికే ఏర్పాటు చేశామని, కేంద్ర బలగాలు, ఏఆర్, సివిల్ ఫోర్స్ ఉందన్నారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద క్రమశిక్షణతో ఉండే విధంగా చూసుకునేందుకోసం గ్రేహౌండ్స్, ఆక్టోపస్, శిక్షణ పొందిన బలగాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. కౌంటింగ్ కేంద్రం లోకి ఐడి కార్డు ఉన్న వారిని మాత్రమే అనుమతించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, డిఎఫ్ఓ వినీత్ కుమార్, డిఆర్ఓ జి.రామకృష్ణారెడ్డి, పార్లమెంటరీ నియోజకవర్గం ఏఆర్ఓ రమేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ గురుకుల పాఠశాలలో హెచ్ఈసీ, సీఈసీ గ్రూపులను ప్రవేశపెట్టాలి

**- అప్పా కమిటి జిల్లా అధ్యక్షులు బంగి ఓబుళపతి**



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : ఉమ్మడి అనంతపురము జిల్లా వ్యాప్తంగా ఉన్న 16 అంబేద్కర్ గురుకుల పాఠశాల ల్లో హెచ్ఈసీ, సీఈసీ గ్రూపులను ప్రవేశ పెట్టి కరువు జిల్లాలో పేద విద్యార్థులకు చదువుకునే అవకాశం కల్పించాలని ఆంధ్రప్రదేశ్ పాఠశాలల పేరెంట్స్ అసోసియేషన్ (అప్పా ) అనంతపురం జిల్లా అధ్యక్షులు బంగి ఓబుళపతి రాష్ట్ర గురుకు లాల సెక్రటరి, ఉమ్మడి జిల్లా సమన్వయ అధికారులను శనివారం ఒక ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా బంగి ఓబుళపతి మాట్లాడుతూ ఉమ్మడి అనంతపురము జిల్లాలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలు 16 ఉన్నాయని, 10 పాఠశాల లు బాలికలకు, 6 పాఠశాలలు బాలురుకు ఉన్నాయన్నారు. అయితే ఈ పాఠశాలల్లో ఇంటర్మీడియట్ కోర్సులు ఎంపీసీ, బైపీసీ కోర్సులు మాత్రమే ఉన్నాయని, బాలుర పాఠశాలల్లో హెచ్ఈసీ, సీఈసీ కోర్సులు లేకపోవడంతో విద్యార్థుల తల్లితండ్రులు లక్షలాది రూపాయిలు అప్పులు చేసి ప్రైవేట్ కళాశాలల్లో చేర్పిస్తూ చదివిస్తున్నారని ఆవేద న వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో కూలీ పనులు చేసుకునే ఎస్సీ,ఎస్టీ,బీసీ ప్రజలు ఇంత డబ్బులు కట్టలేక తమ పిల్లలను చదివించుకోవడానికి తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారన్నారు. అనంతపురము జిల్లాలో ఉన్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం, గురుకులాల సెక్రటరి, ఉన్నతాధికారులు స్పందించి ఉమ్మడి అనంతపురము జిల్లాలోని అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో హెచ్ఈసీ, సీఈసీ గ్రూపులను ప్రవేశపెట్టి విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేయాలని ఓబుళపతి కోరారు.

## సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా హనుమాన్ జయంతి ఉత్సవాలు



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : హనుమాన్ జయంతిని పురస్కరించుకొని సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో తపోవనం లోని శివ శక్తీ సాయి దేవాలయం లో ఈదినం మహన్యాస పూర్వక రుద్రాభిషేకం, సింధూరం, విశేష ద్రవ్యాలతో అభిషేకం, అనంతరం సహస్ర నాగవల్లి దళార్చన, సహస్ర కదలిఫల సమర్పణ కార్యక్రమం ఘనంగా శ్రీ వేదాద్రి ప్రవీణ్ కుమార్ శర్మ పర్యవేక్షణలో నిర్వహించారు. అనంతరం 1008 ఆరటి పండ్లను బుక్కరాయ సముద్రం కొండమీద రాయుడు దేవాలయం వద్ద గల వనర సేన (కోతులకు) ఆహారంగా పంచి పెట్టామని సాయి ట్రస్ట్ అద్యక్షుడు విజయసాయి కుమార్ తెలిపారు. సాయి ట్రస్ట్ అద్యక్షుడు విజయసాయి కుమార్ మాట్లాడుతూ లోక కళ్యాణం కొరకు 11 సార్లు హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహిస్తున్నామని ఈ మొత్తం హనుమాన్ జయంతి కార్యక్రమానికి మా మాతృమూర్తి వై.రుక్మిణి ఆర్థిక సాయంతో నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయి ట్రస్ట్ అద్యక్షుడు విజయ సాయి కుమార్, దేవాయల కమిటీ శ్రీరాములు, దేవేంద్ర , కోదండ రామ భక్త బృందం బ్రహ్మానంద రెడ్డి, సాయి ట్రస్ట్ సభ్యులు స్నేహన్స్, రాఘవేంద్ర, నారాయణ నాయక్, యౌటుబెర్స్ అంజినేయులు,రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## రిజిస్ట్రేషన్ చేసిన ప్రతి రైతుకు విత్తనం అందిస్తాం : ఏడిఏ

కదిరి, మేజర్ న్యూస్ : కదిరి డివిజన్ పరిధి లోని పది మండలా లకు 40598 క్వింటళ్లకు గాను 16000 క్వింటాలు విత్తనం పంపిణి చేసినట్లు ఏడీఏ సత్యనారా యణ తెలిపారు . శనివారం వరకు 33,474 రైతులు 29199 క్వింటాళ్ల విత్తనానికి రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. కదిరి డివిజన్ వేరుశ నగ ఖరీఫ్- 2024 సాధారణ విస్తీర్ణం హెక్టార్లలో ముది గుబ్బ 13512 హెక్టర్లు,తలుపుల 4411, గాండ్లపెంట 3546 , కదిరి 3435 ,నల్లమాడ 6504 ,ఓడి చెరువు 5257, ఎన్ పి కుంట 4128, నల్లచెరువు 2987, తనకల్లు 5315, ఆమడగూరు 4845మొత్తం సాధారణ విస్తీర్ణం 53,930 హెక్టర్లు రైతు కు నాణ్య మైన విత్తనాలు అందించటానికి కృషి చేస్తున్నాం. విడతల వారీగా రైతు భరోసా కేంద్రాలకు విత్తనాలు అందిస్తాం. రిజిస్ట్రేషన్ చేసుకున్న ప్రతి రైతు సంమయనం పాటించి సబ్సి డీ పై విత్తనాలు పొందవలసిందిగా తెలియజేయడమైనది.



## టిఎన్టియుసి ఉపాధ్యక్షుడిగా వెంకట రాముడు నియామకం

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : టిఎన్టియుసి జిల్లా ఉపాధ్యక్షుడుగా అనంతపురం రుద్రంపేట పంచాయితీకి చెందిన వి.వెంకటరాముడు ను, కార్యనిర్వహక కార్యదర్శి గా జె.మదన మోహన్ ను నియమిస్తూ జిల్లా టిఎన్టియుసి అధ్యక్షుడు పోతుల లక్ష్మీ నరసింహ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వెంకట రాముడు, మదన్ మోహన్ మాట్లాడుతూ పార్టీకి మేము చేసిన సేవను గుర్తించి మాకు అవకాశం కల్పించినందుకు టిఎన్టియుసి జిల్లా అధ్యక్షుడు పోతుల లక్ష్మీ నరసింహులుకు మరియు జిల్లా తెలుగుదేశం అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నా మన్నారు. ఈ సందర్భంగా వారిని కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బుగ్గయ్య చౌదరి, నాగభూషణ, నాగేంద్ర, పోతులయ్య, సుధాకర్, పెద్దన్న, ముత్యాలు, రుద్రంపేట పంచాయితీ టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## కార్యకర్తలు సమన్వయం పాటించాలి

నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల కేంద్రములోని వైఎస్ఆర్సీపీ సీనియర్ నాయకులు కల్లిపల్లి శ్రీనివాసులు నివాసం లో పార్టి నేతలు పాత్రి కేయులు సమావేశం నిర్వహించారు. నాయకులు దశరథ నాయుడు మాట్లా డుతూ రాష్ట్రం లో ఎన్నికల ఫలితాలు విడుదల అవుతున్న నేపథ్యంలో ఏ ఒక్కరూ గాని రెచ్చ గొట్టే వ్యాఖ్యలు, గొడవలు, ఊరేగింపులు నిర్వ హించకుండా శాంతిగా సమన్వయం పాటిం చాలని పోలీస్ వారికి సహకరించాలన్నారు. వైఎస్ఆర్సీపీ నాయకులు శ్రీధర్ రెడ్డి,.భాస్కర్ రెడ్డి, నవాజ్ ఖాన్లతో పాటు పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కంటి పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

**- రిటైర్డ్ కంటి వైద్యాధికారి డాక్టర్ నరసింహులు**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** కంటిపట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని రిటైర్డ్ కంటి వైద్యాధికారి డాక్టర్ నరసింహులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు తలుపుల మండలం వేమన్నపేట గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నా సొంత గ్రామంలో ఈ ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహణ నాకెంతో సంతోషాన్ని ఇచ్చిందని తెలిపారు. ఈ శిబిరం మా తల్లిదండ్రులు కీర్తిశేషులు సంకారపు నారాయణమ్మ, కీర్తిశేషులు సంకారపు పుల్లన్నల జ్ఞాపకార్థం గ్రామంలోని శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయ ప్రాంగణంలో నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ శిబిరానికి దాదాపు 75 మంది కంటి రోగులకు ఉచిత వైద్య చికిత్సలను అందించడం జరిగిందని తెలిపారు. త్వరలో వీరికి ఉచితంగా కంటి అద్దాలను కూడా పంపిణీ చేస్తామని తెలిపారు. గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు మాట్లాడుతూ డాక్టర్ నరసింహులు తన సొంత గ్రామంలో ఈ శిబిర నిర్వహణ మాకెంతో సంతోషాన్నిచ్చిందని, వృద్ధులకు, కంటి సమస్యలు ఉన్నవారికి మెరుగైన వైద్యం అందించడం పట్ల డాక్టర్ నరసింహులుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, డాక్టర్ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామ ప్రజలు చట్టపరంగా జీవించాలి - రూరల్ ఎస్సై



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** గ్రామాలలో గ్రామ ప్రజలు చట్టపరంగా జీవించాలని ఎటువంటి గొడవలకు దిగిన కఠిన చర్యలు తోపాటు కేసులు నమోదు చేస్తామని రూరల్ ఎస్సై నరేంద్ర తెలిపారు. ఈ సందర్భంగా వారు మండల పరిధిలోని మల్కాపురం గ్రామములో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికి వెళ్లి క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. గడ్డివాములు, శిథిలావస్థకు చేరిన ఇండ్లు, తాళాలు వేసుకున్న ఇళ్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఓట్ల లెక్కింపు రోజున అనగా జూన్ 4వ తేదీ 144 సెక్షన్ అమలులో ఉంటుందని, ప్రజలు గుంపులు గుంపులుగా తిరగరాదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రూరల్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

**అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు :**

గ్రామాలలో అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని రూరల్ ఎస్సై నరేంద్ర పేర్కొన్నారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్లో రాజకీయ పార్టీ నాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ 144 సెక్షన్ అమలులో ఉన్న నేపథ్యంలో గెలిచిన పార్టీల వారు విజయోత్సవ ర్యాలీలు గాని, సభలు గానీ, సమావేశాలు గాని నిర్వహించకూడదని తెలిపారు. గ్రామాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడిన కఠిన చర్యలతో పాటు కేసులు కూడా నమోదు చేస్తామని హెచ్చరించారు.

# ప్రమాదంలో ఇద్దరు మృతి





**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** డివిజన్ పరిధిలోని చెన్నై కొత్తపల్లి మండలం బసంపల్లి వద్ద జరిగిన ఆటో వ్యాన్ ఢీకొన్న ఘటనలో ధర్మవరం పట్టణం ఎర్రగుంటకు చెందిన నారాయణ (48), ఇందిరమ్మ కాలనీకి చెందిన కంది మల్ల కృష్ణయ్య (65) అక్కడికక్కడే సంఘటన స్థలంలో మృతి చెందారు. సికేపల్లి పోలీసులు తెలిపిన ప్రకారం కొత్తచెరువు నుండి ధర్మారం వైపు ఆటోలో వస్తుండగా, ధర్మారం వైపు నుండి కొత్తచెరువు వైపుకు వెళ్లే ఒక 407 వాహనం ఎదురుగా ఢీకొట్టినది అని తెలిపారు. ఆటోలో ప్రయాణిస్తున్న నారాయణ కృష్ణయ్య ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. సంఘటనా స్థలానికి వెళ్ళిన పోలీసులు మృతదేహాలను ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. అనంతరం కేసు నమోదు చేసుకొని, మృతదేహాలను కుటుంబ సభ్యులకు అందించారు. 407 వ్యానును స్వాధీనం చేసుకున్నారు.

## ఎమ్మార్పీఎస్ కార్యకర్తలపై బైండోవర్ కేసులు పెట్టొద్దు

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** జిల్లా వ్యాప్తంగా మండల, గ్రామీణ ప్రాంతాల్లో ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలపై పోలీసులు బైండోవర్ కేసులు పెట్టి ఇబ్బందులు పెడుతున్నారని, ఈ విషయంపై జిల్లా ఎస్పీ గౌతమిశాలిని స్పందించి బైండోవర్ కేసులపై విచారణ జరిపి న్యాయం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర క్రమశిక్షణ కమిటి చైర్మన్ బీసీఆర్ దాస్ శనివారం కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు నిరక్షరాస్యులని, ఎక్కువగా కూలీ పనులు చేసుకుని జీవించేవారన్నారు. ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా వారిని పోలీసులు పిలిపించి రాజకీయ నాయకుల మాదిరిగా భయభ్రాంతులకు గురిచేయడం సరైంది కాదన్నారు. ఎస్సీ వర్గీకరణకు పార్లమెంట్‌లో చట్టబద్ధత కల్పిస్తామని ప్రధాని మోదీ హామీ ఇవ్వడంతో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ పిలుపు మేరకు ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలకు ఎన్డీఏ కూటమికి మద్దతు ఇచ్చారని తెలిపారు. జిల్లా ఎస్పీ గౌతమి శాలి స్పందించి జిల్లాలోని ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలను పోలీసులు ఇబ్బందులు పెట్టకుండా తగిన సూచనలు ఇవ్వాలని కోరారు.

## హనుమాన్ జయంతి



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** శివానగర్ మెయిన్ రోడ్ నందు గల కార్యసిద్ధి వీరాంజనేయ స్వామి వారి గుడిలో హనుమాన్ జయంతి సందర్భంగా ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగినది. ఇందులో భాగంగా ఆలయానికి దర్శనార్థం వచ్చిన ప్రతి భక్తుని చేత పాలతో ఉత్సవ విగ్రహానికి అభిషేకం చేయించడం విశేషం. అంతేకాకుండా స్వామివారికి పాలాభిషేకం చేయడానికి భక్తులు తండోపతండాలు గా కొన్ని వేల సంఖ్యలో పాల్గొనడం జరిగినది. అంతేకాకుండా స్వామివారి జయంతి సందర్భంగా మధ్యాహ్నం 1 గం నుంచి వచ్చిన భక్తులకు భోజన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు సోమ సుందర్, మరియు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొనడం జరిగినది.

## గంగంపల్లి ఆంజనేయ స్వామి ఆలయంలో
# మాజీ మంత్రి పరిటాల సునీత పూజలు



**రామగిరి మేజర్ న్యూస్:** హనుమాన్ జయంతి సందర్భంగా మండలంలోని గంగంపల్లి సమీపంలో ఉన్న తిరుమల తిరుపతి దేవస్థానంలో వెలసిన ఆంజనేయస్వామిని మాజీ మంత్రి పరిటాల సునీత శనివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి పల పుష్పాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు ఆమెకు అర్చనలు చేసి తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సుధాకర్, మాజీ ఎంపీపీ పరందామ యాదవ్ ,నసనకోట కె.వి రామాంజనేయులు ,మాదాపురం శంకర్ తదితరులు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కనుల పండువగా హనుమాన్ జయంతి వేడుకలు

**-చెలిమి ఆంజనేయస్వామి దేవాలయంలో కిక్కిరిసిన భక్తులు**



**ధర్మవరం మేజర్ న్యూస్.....** ధర్మవరం పట్టణంలో హనుమాన్ జయంతి వేడుకలు ఎంతో వైభవోపేతంగా నిర్వహించారు. శనివారం హనుమాన్ జయంతిని పురస్కరించుకొని వివిధ దేవాలయాలలో ఆంజనేయ స్వామికి ఆకు పూజ, వంటి వివిధ పూజలు నిర్వహించి స్వామివారికి తమపై ఉన్న భక్తి ప్రాపర్తిని చాటుకున్నారు. 200 సంవత్సరాల చరిత్ర గల అతి ప్రాచీన దేవాలయంగా ప్రసిద్ధిగాంచిన చెలిమి ఆంజనేయస్వామి దేవాలయంలో వివిధ ప్రత్యేక పూజలు నిర్వహించి పూజలు అందుకున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు కలశ పూజ హనుమాన్ పారాయణం, ఆంజనేయ స్వామి సూక్తులను భక్తులకు వివరించారు. మొదటిసారిగా చలిమి ఆంజనేయస్వామి దేవాలయాన్ని పునర్ ప్రతిష్ఠించి విగ్రహ స్థాపన ఇటీవల నిర్వహించారు. వీటి తర్వాత మొదటిసారిగా పూజలు నిర్వహించడంతో భారీ ఎత్తున భక్తులు హాజరై స్వామివారి ఆశీస్సులను అందుకున్నారు. దీంతో ఆలయం వద్ద భక్తులతో కిక్కిరిసిపోయింది. ఆలయ నిర్వాహకులు భక్తులకు ఎటువంటి ఆటంకాలు కాలగ కుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. హనుమాన్ జయంతి వేడుకలు పాల్గొన్న భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేసి మధ్యాహ్నం 12 గంటల నుంచి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్నదాన కార్యక్రమంలో వందలాది మంది భక్తులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమి కబ్జాకు యత్నం



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ భూమిని కబ్జా చేయడానికి కొందరు వ్యక్తులు ప్రయత్నిస్తున్నారన్న ఆరోపణలు గ్రామస్తులు చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని మాలసముద్రం పంచాయతీ రాగిమేకలపల్లిలో కదిరి, హిందూపురం రోడ్డు పక్కనే ఉన్న ప్రభుత్వ భూమిని కొంత మంది అధికార పార్టీ వ్యక్తులు కబ్జా చేసి అక్రమ నిర్మాణాలను చేపడుతున్నారని ఆరోపణలు చేశారు. పాత సర్వే నెంబరు ప్రకారం 21-1లో 10ఎకరాల 30సెంట్లు ప్రభుత్వ భూమి ఉంది.



ఇందులో రెండున్నర ఎకర స్మశానానికి, రెండున్న ఎకరా గృహ నిర్మాణంకు ప్రభుత్వం కేటాయించింది. మిగిలిన భూమిలో కొంత మంది అధికార పార్టీకి చెందిన వ్యక్తులు రెండు, మూడు రోజులుగా ప్రభుత్వ భూమిని కబ్జా చేసి నిర్మాణాలు చేపట్టడం జరిగిందని వారు ఆరోపించారు. దీనిపై గోరంట్ల తహశీల్దారును వివరాలు అడుగగా ఈ సమస్య తమ దృష్టికి రాలేదని వెంటనే అధికారులను పంపి విచారిస్తానని ఆయన తెలిపారు. అయితే గతంలో గోరంట్ల తహశీల్దారుగా పని చేసి ఎన్నికల్లో బదిలీ అయిన వ్యక్తి కొంత మందికి పట్టాలు మంజూరు చేసినట్లుగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ విషయంపై సమగ్ర విచారణ జరిపి ఆ పట్టాలను ఒక వేళ మంజూరు చేసినట్లైతే రికార్డులను పరిశీలించాలని గ్రామస్తులు కోరుచున్నారు. కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూమిని కబ్జా పరం కాకుండా కాపాడవల్సిన బాధ్యత అధికారులపై ఉంది.

www.suryaa.com

## రహదారి ప్రమాదంలో కొత్తచెరువు వైసిపి కన్వీనర్ మృతి



**పుట్టపర్తి మేజర్ న్యూస్:** కొత్తచెరువు మండలం వైసిపి కన్వీనర్ జగన్మోహన్ రెడ్డి రహదారి ప్రమాదంలో మృతి చెందారు. శనివారం మధ్యాహ్నం సత్య సాయి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి సమీపంలోని రామాలయం వద్ద ద్విచక్ర వాహనంలో వెళు తున్న జగన్మోహన్ రెడ్డి బొలెరో వాహనాన్ని ఢీకొన్నారు. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన జగన్మోహన్ రెడ్డిని సత్యసాయి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు పేర్కొన్నా రు. తలకు బలమైన గాయం తగలడం వల్ల మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఈ ఘటనపై పుట్టపర్తి అర్బన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి ఆసుపత్రికి వెళ్లి సంఘటన వివరాలు తెలుసుకున్నారు. సత్య సాయి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నుంచి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పెనుకొండకు తరలించారు.

## ముగిసిన జెవివే వేసవి వినోదం



కదిరి, మేజర్ న్యూస్ : శాస్త్రీయ సమాజ నిర్మాణంలో విద్యా ర్థులు భాగస్వామ్యం, వేసవి సెలవుల సద్వి నియోగం కోసం గత వారం రోజులుగా స్థాని క చలపతి టాలెంట్ స్కూల్లో జన విజ్ఞాన వేదిక కదిరి శాఖ నిర్వహించిన "వేసవి వినోదం" కార్యక్రమం శనివారంతో ముగి సింది. ప్రతిరోజు ఉద యం 10 నుంచి 12 గంటల వరకు గణిత సమస్యల సులుభ సాధన, పేపర్ కటింగ్స్, చిత్రలేఖనం, వ్యక్తిగత పరిశుభ్రత, భాష, చెస్, క్యారమ్స్, అబ్బుర పరిచే ఇంద్రజాలం ఇలా రోజుకొక అంశంతో విద్యార్థులకు అవగాహన కల్పిం చడం జరిగింది. శనివా రం జనవిజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షులు బి. నరసారెడ్డి వివిధ రకాల ఫైర్ మిరాకిల్స్ మ్యాజిక్ చేసి విద్యా ర్థులు ను అబ్బు పరిచారు. ఈ సంద ర్భంగా నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విజేతలకు స్థానిక వ్యవ సాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్త ఈ చంద్రాయుడు బహు మతులు అందజేశా రు. ఈ కార్యక్రమంలో ఆర్. చిన్నారావు, కౌసర్ సుల్తానా, మద్దిలేటి, రమేష్ , ప్రసన్న కుమార్, నాగభూషణ, పాఠశాల ప్రధానోపా ధ్యాయులు మనోహర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం



కదిరి, మేజర్ న్యూస్: ఏపిఎస్ ఆర్టీసీ కదిరి డిపో నందు వివిధ హోదాలలో పనిచేసి, పదవీ విరమణ పొందిన మాజీ ఆర్టీసీ ఉద్యో గులైనా డైవర్ నగేష్, ట్రాఫిక్ సూపర్వైజరు లక్ష్మీపతి, ఎడిసి విలాయత్ అలీ, డ్రైవర్ పి.ఎం.బాష ల కుటుం బాలకు ఆర్టీసీ సంస్థ దహన క్రియల ఖర్చును ఒక్కొక్క కుటుం బానికి రూ. 15000లు చొప్పున మంజూరు చేశారు. ఈ మేరకు ఈరోజు నగేష్, మాజీ డ్రైవర్ భార్య ఆనందమ్మ కు రూ. 150 00ల చెక్కును అసిస్టెం ట్ మేనేజరు హరి మోహన్ ఆఫీసులో అందజేశారు. ఇవే కాకుండా మరణాంత రము వర్తించే ఇ.పి.ఎస్ ఫించన్, స్టాఫ్ రిటైర్మెంట్ బెనిఫిట్, సిసిఎస్‌లో దహన క్రియల ఖర్చులకు కూడ సిఫార్సు చేసి నామని హరిమోహన్ తెలిపారు. అయితే.. సర్వీసులో వుండగా, పదవీ విరమణ అనంతరము ఉద్యోగులు తమ భార్యల (నామినీలు) అకౌంట్స్ లను తమకు ఫించన్ వున్న బ్యాంక్ లలోనే అకౌంట్స్ ఓపన్ చేసివుంచుకోవాలని కోరారు. తమ భార్యల పేర్లను కూడ ఆధార్ లో సరిచేసుకోవాలని కోరారు. రిటైర్డు ఉద్యోగులకు ఆర్టీసీ అండగా నిలస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో అకౌం ట్స్ సూపర్వైజరు బాలునాయక్ పాల్గొన్నారు.

# వైఎస్ఆర్సీపీ మళ్లీ అధికారంలోకి రావడం ఖాయం

**– జట్పీటీసీబసిరెడ్డి అనితా విశ్వనాథ్ రెడ్డి**

**– 501 టెంకాయలు కొట్టి ప్రత్యేక పూజలు**

**– హనుమ జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు**



నల్లచెరువు, మేజర్ న్యూస్ : రాష్ట్రంలో వైఎస్ ఆర్సీపీ మళ్లీ అధి కారంలోకి వస్తుం దని, ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెండవ సారి సీఎం గా ప్రమాణ స్వీకారం చేయబోతు న్నారని, కదిరి వైఎస్ ఆర్సీపీ ఎమ్మెల్యే అభ్య ర్థి బి.యస్ మగ్బుల్ అహ్మద్ విజయం సాధించి శాసన సభలో అడుగుపెట్టి ఉన్నత పదవులు చెప్పట్ట బోతున్నారనీ జట్పీ టీసీ బసిరెడ్డి అనితా విశ్వనాథ్ రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పాలపాటి దీన్ని శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి 501 టెంకా యలు కొట్టారు. జట్పీటీసీ అనితా విశ్వనాథ్ రెడ్డి కి సాంప్ర దాయంగా పూర్ణ కుంభం, మంగళ వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు అనంతరం జట్పీటీకి కుటుం బ సభ్యులతో పాటు, కదిరి మైనార్టీ నాయకులు మైను ద్దీన్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి దశరథ నాయుడు లను ఆలయ కమిటీ చైర్మన్ భాస్కర్ రెడ్డి దృశ్శా లువలతో సన్మానించారు. అనంతరం ఆల య పరిధిలో గా గజ స్తూపం వద్ద 501 టెంకాయలును కొట్టారు. బారి ఎత్తున పార్టీ శ్రేణులు ఆనందం తో హాజరై కార్యక్ర మంలో పాలు పంచు కున్నారు. బసిరెడ్డి అనితా విశ్వనాథ్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్య మంత్రి వైఎస్ జగన్మో హన్ రెడ్డి పాలనతొ ప్రజల గుండెల్లో చెరగని ముద్రవేసు కున్నారని, సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర అభి వృద్ధికి నిరంతరం కృషి చేశారని, కులమత వర్గ పార్టీలకు అతీ తంగా అర్హులైన ప్రతి ఒక్కరికి నేరుగా పథ కాలు అందించిన ఘనత మన ప్రభు త్వందని, ప్రజా నేతను మళ్లి ఇంకోసారి ముఖ్యమంత్రిగా ప్రమా ణ స్వీకారం చేయబో తున్నారని, కదిరి ఎమ్మెల్యే గా మగ్బుల్ అహ్మద్ అసెంబ్లీకి వెళ్ళటం ఖాయం అని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎంపీటీసీ కొనపల్లి రమణా రెడ్డి, జేసీయస్ కన్వీనర్ సమీవుల్లా, వక్ఫోర్డ్ డైరెక్టర్ ఖలందర్, సర్పంచులు హైటెక్ రమణ, యూసుఫ్, స్వర్ణ రమణా రెడ్డి, పంచ రత్నమ్మ,%ఎ%అగ్రి కమిటీ చైర్మన్ ముస్త ఫా, ఎంపీటీసీలు భాస్కర్ రెడ్డి, లక్ష్మి రామాంజి సీనియర్ నాయకులు లక్ష్మీపతి యాదవ్, కళ్ళిపల్లి శ్రీనివాసులు, జిల్లా రైతు సంఘం నాయ కులు శ్రీధర్ రెడ్డి, మైనార్టీ నాయకులు భావాఖాన్, నజీర్, బాలాజీ రాయల్, తనకల్లు ఉంది మాజీ మార్కెట్ యార్డు వైస్ ఛైర్మన్ నాగ భూషణం, ముక్కు రామాంజినే యులు, పోలీస్ చిన్న రెడ్డెప్ప, బాబు రెడ్డి, అదెప్ప, సూర్య నారాయణ రెడ్డి, సూరి, నాగభూషణ, ఆల్లుగుండు హరిశేఖర్ రెడ్డిలు, జయచంద్రా రెడ్డి, మని, వీరా రెడ్డి, బాలు, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ హనుమాన్ జయంతి



నల్లమాడ, మేజర్ న్యూస్ : నల్లమాడ లో స్వాతి క్లినిక్ యందు డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు ఆధ్వ ర్యంలో శనివారం హనుమాన్ జయంతిని ఘనంగా జరుపుకు న్నారు. స్వామివారి మహిమలను తరతరా లుగా భక్తులు పాలిట కొంగుబంగారమై శ్రీరాములవారి అగ్ర భక్తుడై భక్తులకు ఎన్నండి ఉండి అన్ని వేళలా ఆశీస్సులు అందజేస్తున్న శ్రీ వీరాం జనేయ వీరాంజనేయ స్వామి వారి జయం తిని జరుపుకో వడం చాలా సంతోషకరమని ఇది మా పూర్వజన్మ సుకృత ఫలమని, భక్తులు కొనియాడారు. జైశ్రీరామ్ జై వీరాం జనేయ, జై వీరాం జనే య అభయాం జనేయ అని భక్తులు వీరాంజనేయ అని కొలిచారు. భక్తులు యెడల ఆంజనేయ స్వామి ఆశీస్సులను ఎల్లవేళలా ఉండా లని మహిమలను కొని యాడారు. మీ ఆశీస్సు లు వల్ల రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి కావాలని, పల్లె సింధూర రెడ్డి , పుట్ట పర్తి ఎమ్మెల్యేగా హిం దూపురం పార్లమెంటు ఎంపీగా. బి.కె పార్థసా రథి అత్యధిక మెజార్టీ తో గెలివని స్వామి వారిని వేడుకున్నారు. కార్యక్రమంలో డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు, పఠాన్ బాబావలి, ఎం రవి కుమార్, కేబి మంజు నాథ్ రెడ్డి, డి అరవింద్ బాబు, డి.హనుమంత రెడ్డి, మహేంద్ర నాయ క్, జై శ్రీనివాసులు, పి. ప్రతాప్, టైలర్ విశ్వ నాథ్, ఎం ఆంజనే యులు, బి శేఖర్, ఎం రామకృష్ణ భక్తులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో హనుమజయంతి వేడుకలు

నల్లచెరువు, మేజర్ న్యూస్ :ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పాలపాటి దిన్నే శ్రీ ఆంజనేయస్వామి ఆల యంలో హనుమ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. ఆలయ కమిటీ చైర్మన్ డి.భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రతేక పూజ లు, అభిషేకాలు అర్చనలు లతో పాటు దూప దీప నైవేద్యాలు సమర్పించి, భక్తాదులకు స్వామి వారి దర్శన భాగ్యం కల్పిం చా రు..వివిధ ప్రాంతాలు నుం డి భక్తాదుకు విచ్చేసి స్వామి వారి కృప లో పాల్గొన్నారు. అన్ని గ్రామాల్లో శ్రీ హను మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉద యం నుండే ఆల యా లు భక్తులతో కిటకి టలా డాయి, శ్రీ రామ నామ స్మరణ, భక్తి భజనలు, ఆలాపనలు తో ప్రజలు సంతోషంగా వేడుకలు జరుపుకున్నారు.



## ఘనంగా షేక్ ఇబ్రహీం పుట్టిన రోజు వేడుకలు

నల్లచెరువు, మేజర్ న్యూస్ : వైఎస్ ఆర్సీపీ యువ నాయకులు షేక్ ఇబ్ర హీం పుట్టిన రోజు వేడుకలు జేసియస్ కన్వీనర్ సమీవులా ఆధ్వర్యంలో మండ లంలో ఘనంగా జరిగాయి. జట్పీటీసీ బసిరెడ్డి విశ్వనాథ్ రెడ్డి హాజరై ఇబ్రహీంకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేకు కోసి వారికి తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఇబ్రహీం మాట్లాడుతూ.తన పై చూపిన ఈ అభిమానంకి ప్రతి ఒక్కరూ కి ధన్యవాదాలు తెలిపారు. ఆలయ కమిటీ చైర్మన్ భాస్కర్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి దశరథ నాయుడు, వక్ఫ్ బోర్డు డైరక్టర్ కలందర్, సర్పంచులు హైటెక్ రమణ,యూసుఫ్, ఎంపీటీసీలు భాస్కర్ రెడ్డి, రామాంజి, గోపాల్ రెడ్డి, బాలు తదితరులు పాల్గొన్నారు.



# అనంతలో కౌంటింగ్ టెర్రర్..

**- ఉత్కంఠలో పార్టీ శ్రేణులు**

**- జోరుగా సాగుతున్న బెట్టింగ్**

**- పోలీసుల గట్టి బందోబస్తు**

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా వ్యాప్తంగా ఎన్నికల కౌంటింగ్ టెర్రర్ నెలకొంది. ఏ నలుగురు కలిసిన ప్రధానంగా ఇదే చర్చ కొనసాగుతోంది. ప్రధాన రాజకీయ పార్టీల నేపథ్యంలో ఆయా పార్టీలు విజయం సాధిస్తాయని ఎవరికి వారు అంచనాలు వేసుకుంటున్నారు. ప్రధానంగా ఆయా పార్టీల అభ్యర్థుల బలాబలాల నేపథ్యంలో వేర విజేతలు గా వారినే నిర్దేశిస్తున్నారు. దీంతో అనంతపురం జిల్లా వ్యాప్తంగా ఇదే టెన్షన్ గా కొనసాగుతోంది. గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రవ్యాప్తంగా ఉత్కంఠ నెలకొన్న నేపథ్యంలో ప్రధాన పార్టీలు విజయం సాధిస్తాయని ఆయా వర్గాల ప్రజలు అంచనాలు వేస్తున్నారు. జిల్లాలోని ప్రతి గ్రామంలో ఇదే అంశంపై ప్రధానంగా చర్చ కొనసాగుతోంది.

ఉత్కంఠలో పార్టీ శ్రేణులు ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా ప్రధాన పార్టీలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తెలుగుదేశం పార్టీల అభ్యర్థుల విజయంపై ఎవరికివారు ధీమా వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా పోలింగ్ సరళి పెరిగిన నేపథ్యంలో ఓటర్ల నాడిని పట్టుకోవడం లో ఆయా రాజకీయ పార్టీలు ఎంత మేర విజయం సాధించారనేది ఉత్కంఠ రేపుతున్న నేపథ్యంలో ఆయా పార్టీలు విజయం తమ వైపే ఉందంటూ తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. దీనికోసం ఆయా పార్టీలు విజయం పై ధీమా వ్యక్తం చేస్తున్నారు. ప్రజానాడిని పట్టుకోవడంలో అధికార పార్టీ విజయం సాధిస్తుందా లేక ప్రతిపక్ష పార్టీ కూటమిగా ఏర్పడి ప్రజల నాడిని పట్టుకుందా అనేది ఉత్కంఠ గా మారింది. ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా ఈ అంశానికి సంబంధించి ప్రధాన చర్చా కొనసాగుతోంది.

### జిల్లాలో జోరుగా బెట్టింగ్

జిల్లావ్యాపగా బెట్టింగ్ పెద్ద ఎత్తున సాగుతోంది. క్రికెట్ బెట్టింగ్ కు మించి అభ్యర్థుల విజయాలపై బెట్టింగ్ కాస్తున్నారు. ఒక తరుణంలో తెలుగుదేశం పార్టీ అధికారాన్ని చేజిక్కించుకుంటుందని అధిక రేటుకు బెట్టింగ్ కడుతున్నారు. ఇతర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున జిల్లాకి చేరుకున్న నేతలు ఆయా పార్టీలపై బెట్టింగ్ కాస్తున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీతో పాటు తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు విజయం సాధిస్తారని పెద్ద ఎత్తున బెట్టింగ్ కొనసాగుతోంది. బెట్టింగ్ కు ఏది అనర్హం కాదని ఆయా నేతలు రుజువు చేస్తున్నారు. ఒకవైపు పార్టీ విజయం సాధిస్తుందని మరోవైపు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి అవుతారని స్థానిక ఎమ్మెల్యేలే విజయం సాధిస్తారంటూ బెట్టింగ్ సాగుతోంది.

### గట్టి బందోబస్తు

ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా ఎన్నికల కౌంటింగ్ దగ్గర పడుతున్న నేపథ్యంలో పోలీసులు పెద్ద ఎత్తున చర్యలు తీసుకున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్ ను అమలు చేస్తున్నారు. ఎన్నికల అనంతరం తాడిపత్రి తో పాటు ఇతర ప్రాంతాలలో చెదురు మధురు ఘటనలు చోటు చేసుకున్న నేపథ్యంలో పెద్ద ఎత్తున ఆయా నియోజకవర్గాలలోని దాడులకు జరిగిన ఘటనలకు సంబంధించి అనేకమంది పై కేసులను నమోదు చేశారు. దీంతో ఆయా ప్రాంతాలలోని వారిని అప్రమత్తం చేస్తూ పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇప్పటికే నగరంలోని జేఎన్టీయూ పరిధిలో మూడు కిలోమీటర్ల మేర జోన్ గా ప్రకటించారు. నిత్యం పర్యవేక్షణలో జేఎన్టీయూ పరిసరాలు కొనసాగుతున్నాయి. ఎలాంటి ఇబ్బందులు లేకుండా కౌంటింగ్ ప్రక్రియను విజయవంతంగా ముగించాలని పోలీసు యంత్రాం గం చర్యలు చేపట్టింది.

# కొండెక్కిన కోడిమాంసం ధర..





**- చికెన్ కిలో రూ. 250**

**- మాంసం ప్రియులు బెంబేలు**

కదిరి టౌన్, మేజర్ న్యూస్: వేసవికాలం చికెన్ మాంసం ధరలు అమాంతం తగ్గుతాయి. కానీ ఎండ వేడిమికి చికెన్ తినేవారు సైతం వెనక డుగు వేస్తున్నారు. అయితే ప్రస్తుతం చికెన్ ధరలు కొండెక్కి కూర్చున్నాయి. బాయిలర్ కోడి కిలో చికెన్ ధర రూ.250 పలుకుతోంది. నాటుకోడి అయితే 350 రూపాయలు కిలో అని వ్యాపారులు చెబుతున్నారు. ధర తక్కువగా ఉన్న సమయంలో పట్టణవాసులు అధికంగా కొనుగోలు చేసేవారని ప్రస్తుతం కిలో చికెన్ ధరను చూసి కొనేవారు కూడా తక్కువయ్యారని వ్యాపారులు పేర్కొం టున్నారు. ఎండ వేడిమికి కోళ్ల పెంపకం దారులు వెనకడుగు వేయడంతోనే చికెన్ ధరలు పెరిగినట్లు వ్యాపారులు చెబుతు న్నారు. ప్రజలు సైతం విపరీతంగా కాస్తున్న ఎండలకు చికెన్ కొను గోలుకు ఆసక్తి చూప లేదని ఈ కారణంగా సైతం చికెన్ ధరలు అమాంతం పెరిగినట్లు తెలిపారు. కదిరి పట్టణంలో దాదాపు 60 నుంచి 70 దాకా చికెన్ దుకాణాలు ఉండగా ధరలు పెరిగిన కారణంగా కొందరు మంగళవారం ఆదివారం మినహా చికెన్ సెంటర్ లను మూసి వేస్తున్నారు. దాదాపుగా తాము రెండు రోజుల మినహా ఇతర రోజులలో సెంటర్లు మూసివేస్తు న్నామని ధరలు పెరిగిన కారణంగానే చికెన్ ప్రియులు కొనుగోలు చేయడానికి మరో ఒకటిన్నర నెలపాటు చికెన్ ధరలు ఇలాగే ఉంటాయని వ్యాపా రులు తెలిపారు.

# ఉరి వేసుకుని మహిళ ఆత్మహత్య..

రొద్దం, మేజర్ న్యూస్ : మండలంలోని పెద్దకోడి పల్లి గ్రామ సమీప పొలాలలో గుర్తు తెలియని మహిళ వేప చెట్టుకు ఉరి వేసుకుని మృతి చెందింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు ధర్మవరం పట్టణంలోని దుర్గా నగర్ కు చెందిన ఎరికల లక్ష్మి (23)గా గుర్తించారు. మృతదేహాన్ని పంచనామ కోసం పెనుగొండకు తరలించినట్లు స్థానిక ఎస్సై వలీబాషా తెలిపారు. ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
మడకశిర టౌన్, మడకశిర రూరల్,
గుడిబండ, రాయదుర్గం ఇన్‌చార్జ్,
రాయదుర్గం టౌన్, రాయదుర్గం రూరల్,
పుట్టపర్తి రూరల్, కొత్త చెరువు,
యల్లనూరు, పెద్దపప్పూరు, పుట్లూరు,
పెద్దవడుగూరు, యాడికి.



# శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తీసుకుంటాం : ఎస్సై

బుక్కపట్నం మేజర్ న్యూస్ : బుక్కపట్నం మండల కేంద్రంలో శనివారం సాయంత్రం ఎస్సై సురేష్ బాబు ,ఏఎస్ఐ రమణ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన తేరు సర్కిల్ నందు ఆటో ద్వారా అనౌన్స్మెంట్ చేస్తూ ఎన్నికల ఫలితాలు నేపథ్యంలో ప్రజల అప్రమత్తంగా ఉండాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండాలని మండల కేంద్రంలో పోలీస్ యాక్ట్ , 144 సెక్షన్లు ఉంటాయని ఎస్సై సురేష్ బాబు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ రమణ , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సోమవారమే వారపు సంత..

**- పంచాయతీ కార్యదర్శి**

నల్లమాడ, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో ప్రతి మంగళవారం జరిగే వారపు సంత ఈ వారము వారమే నిర్వహిస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి జనార్దన్ రెడ్డి, సర్పంచ్ రామవత్ భారతీ బాయి తెలిపారు. ఇందులో భాగంగా ఎన్నికల కౌంటింగ్ కారణంగా వారసంతను ఒకరోజు ముందే నిర్వహిస్తు న్నామని వినియోగదారులు ఈ విషయాన్ని గమనించాలని వారు కోరారు.